RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:72 FRIDAY,AUGUST 21,2026 PAGES:12 COST: 2/-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :72 శుక్రవారం, ఆగష్టు 21, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై స్టే ఎత్తివేతకు నిరాకరణ

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు
- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై మిగతా12లో




## ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతపై బిగ్ అప్‌డేట్

### కొత్తగా వారికి కూడా మంజూరు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూసే వారికి బిగ్ అప్‌డేట్. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ 15 నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొత్తం 2.5 లక్షల ఇళ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే గతంలో కంటే ఈసారి మిగతా2లో



## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం



క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడి

అందరూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణే ప్రధానమని, ఎంతటి వారైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత (మంత్రి కొండా సురేఖ కుమార్తె), కాంగ్రెస్ ఎమ్మెల్యేపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండా సుస్మిత వ్యవహారంలో ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరామని తెలిపారు. వారు ఇచ్చే వివరణ ఆధారంగా క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎవరికి వారు తమకు తామే అభ్యర్థులుగా ప్రకటించుకోవడం సరికాదని చురకలంటించారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుకు స్పష్టమైన నియమావళి, ఎన్నికల కమిటీలు మిగతా2లో

## రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్

### 2028 నాటికి పూర్తికి తెలంగాణ సర్కార్ ప్లాన్

- జహీరాబాద్ స్మార్ట్ సిటీతో రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 2 లక్షల ఉద్యోగాల లక్ష్యం
- 2028 మార్చి నాటికి మౌలిక సదుపాయాల పూర్తికి ప్రణాళిక
- మొదటి దశలో 3,245 ఎకరాల్లో పారిశ్రామిక నగరం నిర్మాణం
- ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై ప్రధాన దృష్టి
- హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా అభివృద్ధి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా తయారీ రంగంలో సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని, తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2028 మార్చి నాటికి ఈ ప్రాజెక్టులో కీలకమైన మౌలిక సదుపాయాలను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇటీవల వెల్లడించారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు సంస్థ (నిక్డిట్) సమావేశంలో తెలంగాణ సచివాలయం మిగతా2లో




## అప్పుడు తప్పులు? ఇప్పుడు తిప్పలు?

- నోమ్యాపింగ్ లోకి చేరిందా? ఎనామలీస్ లోకి మారిందా?
- లక్షలాదిమందిఓటర్లలో అయోమయం?'సర్' చేయకపోతే ఇబ్బందులు?
- 6,72,678 మంది ఫారాలలో వ్యత్యాసాలు?
- పేర్లలో,ఇంటిపేర్లలో అక్షర దోషాలు?ఎవరు బాధ్యులు?

12




## ఏసీబీ అధికారుల అదుపులో ఇబ్రహీంపట్నం ఏఓ శ్రీనివాస రెడ్డి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ ల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ 2లో

## ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్ఐ రూ.30 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కామారెడ్డి నివాసంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు లంచం తీసుకుంటూ రాజంపేట ఎస్ఐ ఆంజనేయులు ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు దొరికిపోయారు. బాధితుడు మరియు ఏసీబీ అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...మిగతా2లో



## హైదరాబాదీలకు కొత్త సమస్య..




### ఈ ప్రాంతాల్లో రాత్రి అయితే నరకమే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో దోమల బెడద కొత్త రూపంలో కనిపిస్తోంది. సాధారణంగా ఒక్కో దోమను చూడటం సహజమే. కానీ లంగర్‌హౌస్‌లో మిగతా2లో



## వన్ వేపై సర్‌ప్రైజ్ చెక్

### సామాన్యుడిలా బైక్‌పై కేబీఆర్‌కు సీపీ సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 20:** హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణ పనుల కారణంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఆగస్టు 18 నుంచి వన్-వే ట్రాఫిక్ విధానం అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీపీ సజ్జనార్ వన్ వే ట్రాఫిక్‌పై సర్‌ప్రైజ్ చెక్ నిర్వహించారు. సామాన్యుడిలా బైక్‌పై ప్రయాణిస్తూ ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. రోడ్ నంబర్ 45 నుంచి ఫిల్మ్‌నగర్ వరకు బైక్‌పై రెండు సార్లు తిరుగుతూ ట్రాఫిక్‌ను మిగతా12లో

## నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

- క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ
- రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత అనుచిత వ్యాఖ్యలు
- కొండా సురేఖకు నోటీసులు జారీ చేసిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ



2



## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ..

### పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు

2



## సనత్ నగర్ టిమ్స్‌పై ప్రభుత్వం మరో అప్డేట్..

### సాధారణ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సనత్ నగర్ టిమ్స్ సేవలు రేపటి నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి. సోమవారం ఈ హాస్పిటల్‌ను సీఎం రేవంత్ ప్రారంభించగా.. తొలుత ఓపీ సేవలు ప్రారంభమ య్యాయి. శుక్రవారం నుంచి ఐపీ సేవలు కూడా ప్రారంభించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆపరేషన్లు ప్రారంభం కావడానికి సమయం పట్టే అవకాశముంది.తెలంగాణ ప్రజలకు భారీ శుభవార్త. సనత్ నగర్ టిమ్స్ ఇప్పటికే ప్రారంభమైన విషయం తెలిసిందే. సోమవారం ఈ హాస్పిటల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అయితే పూర్తి స్థాయిలో మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## ఏసీబీ అధికారుల అదుపులో ఇబ్రహీంపట్నం ఏఓ శ్రీనివాస రెడ్డి..

హైదరాబాద్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. శ్రీనివాస రెడ్డి ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా విధుల్లో ఉన్నారు. శ్రీనివాస రెడ్డి ఇల్లు, కార్యాలయంతో పాటు మరో 5 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు చేసింది. సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంక్ బ్యాలెన్స్ గుర్తించారు. కర్మన్‌ఘాట్‌లో రెండు రెసిడెన్షియల్ ఫ్లాట్లు.. విలువ రూ.2.63 కోట్లు. కర్మన్‌ఘాట్‌లో G+3 పటటంట్‌హౌస్.. విలువ రూ.1.61 కోట్లు. యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమి. వివిధ ప్రాంతాల్లో 8 ఓపెన్ ప్లాట్లు గుర్తించారు. నరేంద్ర బార్ అండ్ రెస్టారెంట్‌లో రూ.86 లక్షల పెట్టుబడి శ్రీనివాస రెడ్డికి ఉన్నట్లుగా ఏసీబీ గుర్తించింది. సోదాల్లో రూ.4 లక్షల నగదు, బ్యాంకులో రూ.8.60 లక్షల బ్యాలెన్స్, 680 గ్రాముల బంగారు ఆభరణాలను ఏసీబీ స్వాధీనం చేసుకుంది. నాలుగు ఫోర్‌వీలర్లు, మూడు టూ వీలర్లు కలిపి 7 వాహనాలు. వాహనాల విలువ సుమారు రూ.59 లక్షలు. ఇంటిలోని రూ.11 లక్షల విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్ గ్యాజెట్లు సీజ్ చేశారు. బ్యాంకులో 46 తులాల బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు గుర్తించారు. శ్రీనివాస రెడ్డి ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.6.87 కోట్లు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ వందల కోట్లు ఉంటుందని అంచనా. గతంలోనూ శ్రీనివాస రెడ్డిపై 2009లో ఆదాయానికి మించిన ఆస్తులు కేసు నమోదైంది. అప్పట్లో మహేశ్వరం మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో కేసు నమోదైంది. మరికొద్ది సేపట్లో శ్రీనివాస రెడ్డిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు.

## ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్ఐ రూ.30 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారి

కామారెడ్డి నివాసంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు లంచం తీసుకుంటూ రాజంపేట ఎస్ఐ ఆంజనేయులు ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు దొరికిపోయారు. బాధితుడు మరియు ఏసీబీ అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న రాజంపేట ఎస్ఐ ఆంజనేయులు, ఒక సిమెంట్ దుకాణం వ్యవహారంలో సిద్ధారాములు అనే వ్యక్తి నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గతంలో రూ.20 వేలు స్వీకరించినట్లు సమాచారం. కాగా, గురువారం మధ్యాహ్నం ఎన్జీవోస్ కాలనీలోని తన నివాసంలో మిగతా రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఆంజనేయులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయన నివాసంలో సోదాలు నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణే ప్రధానమని, ఎంతటి వారైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత (మంత్రి కొండా సురేఖ కుమార్తె), కాంగ్రెస్ ఎమ్మెల్యేపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండా సుస్మిత వ్యవహారంలో ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరామని తెలిపారు. వారు ఇచ్చే వివరణ ఆధారంగా క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎవరికి వారు తమకు తామే అభ్యర్థులుగా ప్రకటించుకోవడం సరికాదని చురకలంటించారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుకు స్పష్టమైన నియమావళి, ఎన్నికల కమిటీలు ఉంటాయని, అందరూ పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. 22ఏ భూముల వ్యవహారంలో కింది స్థాయిలో జరిగిన పొరపాటుపై ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ విషయం తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## హైదరాబాదీలకు కొత్త సమస్య..

హైదరాబాద్‌లో దోమల బెడద కొత్త రూపంలో కనిపిస్తోంది. సాధారణంగా ఒక్కో దోమను చూడటం సహజమే. కానీ లంగర్‌హౌస్‌లో మాత్రం దోమలు గుంపులుగా చేరి.. సుడిగాలిలా పైకి దూసుకెళ్తున్న దృశ్యాలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.హైదరాబాద్ వాసులకు కొత్త సమస్య మొదలైంది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో దోమల గుంపులు ప్రజలను తెగ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇందుకు సబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతన్నాయి. వైరల్ వీడియోలో భారీ సంఖ్యలో దోమలు ఒకచోట గుంపుగా చేరి.. భూమి నుంచి పైకి ఎగురుతూ, వలయాకారంలో తిరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. చూస్తే దోమలు సుడిగాలిలా తిరుగుతున్నాయా? అనే అనుమానం కలుగుతోంది.అయితే అసలు దోమలు ఇలా గుంపులుగా ఎందుకు తిరుగుతున్నాయి? ఇది దోమల సహజ ప్రవర్తనా? లేక ఆ ప్రాంతంలోని ప్రత్యేక వాతావరణ పరిస్థితుల కారణంగా ఇలా గుంపుగా చేరుతున్నాయా? అనే ప్రశ్నలు స్థానికుల్లో మొదలయ్యాయి.అంతేకాదు లంగర్‌హౌస్ నుంచి టోలిచౌకి వరకు ఇదే పరిస్థితి? నెలకొంది. లంగర్‌హౌస్, టోలిచౌకి, మెహదీపట్నం, గోల్కొండ, జూబ్లీహిల్స్, షేక్‌పేట్ వరకు రోడ్డుపై తీవ్రంగా సంచరిస్తున్న దోమల గుంపు స్థానికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. మురుగు కాలువలు, నిలిచిపోయిన నీరు, చెత్త పేరుకుపోవడం వంటి కారణాలతో దోమలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. సాధారణంగా వర్షాకాలంలో దోమలు ఉండేవని.. కానీ మరీ ఇంత భారీ సంఖ్యలో గుంపుగా దోమలు ఇలా సుడిగాలిలా కనిపించడం మాత్రం ఇదే మొదటిసారి అంటున్నారు స్థానికులు. కొందరు ఈ దృశ్యాలను తమ ఫోన్లలో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. జీహెచ్‌ఎమ్ అధికారులకు ట్యాగ్ చేస్తున్నారుదోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువలను శుభ్రం చేయాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అధికారులను కోరుతున్నారు. ఇక వైరల్ అవుతున్న ఈ దృశ్యాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దోమలు నిజంగానే సుడిగాలి ఆకారంలో తిరుగుతున్నాయా? లేక పెద్ద సంఖ్యలో ఒకేచోట గుంపుగా ఎగరడం వల్ల కెమెరాలో అలా కనిపిస్తుందా? అనేది తెలుసుకోవాల్సి ఉంది. ఏదేమైనా.. ప్రజలను ఇబ్బంది పెడుతున్న దోమల సమస్యపై అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. దోమల ఉత్పత్తికి కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటేనే ప్రజలకు ఈ బెడద నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు.

## సనత్ నగర్ టిమ్స్‌పై ప్రభుత్వం మరో అప్డేట్..

అయితే పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి ఇంకా రాలేదు. ఆగస్ట్ 21వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో అన్నీ సేవలు ప్రారంభించనున్నారు. ఇన్‌పేషెంట్(ఐపీ) సేవలు శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఔట్ పేషెంట్(ఓపీ) సేవలు ప్రారంభమవ్వగా.. భారీగా స్పందన వస్తోంది. ట్రయల్ రన్ సమయంలో రోజుకు 200 మంది వరకు హాస్పిటల్‌కు రాగా.. బుధవారం నాటికి ఈ సంఖ్య 700 దాటింది. ప్రతీ రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఓపీ రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా.. మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు సేవలు అందిస్తున్నారురేపటి నుంచి పూర్తి స్థాయిలో సేవలు శుక్రవారం నుంచి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభం కానున్నాయి. ఇటీవల రేవంత్ రెడ్డి ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా ఆపరేషన్ థియేటర్లు, వార్డులను పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించారు. ఒకేసారి పెద్ద మొత్తంలో సందర్శకులు రావడంతో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ముప్పు ఏర్పడే అవకాశముంది. దీంతో సిబ్బంది హాస్పిటల్ మొత్తం ప్యూమిగేషన్ ప్రాసెస్ చేపట్టారు. గురువారంతో ప్యూమిగేషన్ ప్రక్రియ పూర్తవ్వగా.. శుక్రవారం నుంచి ఐపీ సేవలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నాయి. అయితే త్వరలో రెండో దశ ప్యూమిగేషన్ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పూర్తై బ్యాక్టీరియా పూర్తిగా తొలగిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత ఆపరేషన్లు ప్రారంభిస్తారు. అయితే ఆపరేషన్లు ప్రారంభం కావడానికి మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశముందని తెలుస్తోంది.నిమ్స్ తరహాలో చార్జీలు పేదలకు అత్యున్నత కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ హాస్పిటల్‌ను నిర్మించింది. కార్పొరేట్ ఆస్పత్రులను తలపించే విధంగా దీని నిర్మాణం చేపట్టారు. మొత్తం 1082 పడకలు ఉండగా.. 300 ఐసీయూ బెడ్స్ ఉన్నాయి. ఇప్పటికే ఓపీ, ఐపీ సేవలు ప్రారంభమవ్వగా.. రెండు, మూడు వారాల్లో సర్జరీలు కూడా ప్రారంభమవుతాయి. ఈ ఆస్పత్రిని దాదాపు రూ.1126 కోట్లతో నిర్మించగా.. 2360 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే ఇక్కడ సాధారణ రోగులకు నిమ్స్ మాదిరిగానే ఛార్జీలు వసూలు చేస్తారు. నాలుగు బ్లాకులుగా ఈ హాస్పిటల్ నిర్మించారు. అలాగే ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను తొలిసారిగా ప్రవేశపెట్టారు. దీని వల్ల మెడికల్ టెస్టులు రెండు నిమిషాల్లోనే పూర్తవుతాయి. మొత్తం 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రో బయాలజీ ల్యాబ్, 10 బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి.

# రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ..

తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (నవీణూా) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగిం చాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందిం చకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేం దుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతపై బిగ్ అప్‌డేట్..

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూసే వారికి బిగ్ అప్‌డేట్. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ 15 నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొత్తం 2.5 లక్షల ఇళ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే గతంలో కంటే ఈసారి మరింత త్వరగా ప్రభుత్వం ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. ఇటీవలే హైదరాబాద్ పరిధిలోని నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వం, లబ్ధిదారులకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే నెల 15 నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన లబ్ధిదా రుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి, వారికి ఇళ్ల మంజూరు పత్రాలను అందించాలని హౌసింగ్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది. అంతేకాదు, వచ్చే ఏడాది మార్చి నాటికి 2.5 లక్షల ఇళ్ల పంపిణీని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. హైదరాబాద్ పరిధి లోని 16 నియోజకవర్గాలు మినహా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజ కవర్గానికి 2,500 ఇళ్లను నిర్మించను ంది. లబ్ధిదా రులను గుర్తించేందుకు చేపట్టిన సర్వేలో రాష్ట్రంలో సుమారు 50 వేల మంది సొంత ఇళ్లు లేక గుడిసెల్లో నివసిస్తున్నట్లు తేలింది. దీంతో రెండో విడతలో వీరికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని హౌసింగ్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా బండల ఇళ్లు, రేకుల ఇళ్లలో నివసించే వారికి పైకప్పు (స్లాబ్) నిర్మించి ఇచ్చేందుకు 'రూఫ్ పునఃప్రారంభం' అనే మరో కొత్త పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 70 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టనుంది. వీటికి సంబంధి ంచిన ఎంపిక ప్రక్రి య పూర్తైన తర్వాత లబ్ధిదారుల జాబితా జిల్లా కలెక్టర్ల వద్దకు చేరుతుంది. కలెక్టర్లు దాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్థానిక ఇన్‌ఛార్జ్ మంత్రికి అందజేస్తారు. మంత్రి నుంచి ఆమోదం లభించిన తర్వాత అధికారులు లబ్ధిదా రుల పేర్లను అధికారి కంగా ప్రకటిస్తారు. ఈ మొత్తం ప్రక్రియను వచ్చే నెల 15 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు. మొత్తంగా రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని నిర్ణయి ంచిన ప్రభుత్వం, వీటి నిర్మాణం కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది.

# నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సుస్మితా పటేల్ వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్.. ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని పీసీసీని కోరింది. అలాగే క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, ఎంపీ మల్లు రవి కూడా స్పందించారు. దీనిపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరతామని అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం క్రమశిక్షణ కమిటీ ముందు కొండా సురేఖ హాజరై.. వివరణ ఇచ్చారు.

# రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా తయారీ రంగంలో సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడుల ను ఆకర్షించాలని, తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2028 మార్చి నాటికి ఈ ప్రాజెక్టులో కీలకమైన మౌలిక సదుపా యాలను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇటీవల వెల్లడిం చారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు సంస్థ (నిక్డిట్) సమావేశంలో తెలంగాణ సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి ఈ వివరాలను తెలిపారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉండేలా జహీరాబాద్ పారిశ్రామిక నగరాన్ని తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన వివరిం చారు. హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో మొదటి దశలో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ స్మార్ట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 17 గ్రామాల్లో 12,635 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఇండస్ట్రియల్ నోడ్, జహీరాబాద్ పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో ఉంది. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి సంస్థ (ఎన్ఐసీడీసీ) నివేదిక ప్రకారం, మొదటి దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 1,90,031 ఉద్యోగాల కల్పనను అంచనా వేశారు. ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం.. సుమారు 1,939 ఎకరాలను పారిశ్రామిక అవసరాలకు, 55 ఎకరాలను లాజిస్టిక్స్ కోసం, 607 ఎకరాలను పచ్చదనం కోసం కేటాయించారు. మిగిలిన భూమిని రోడ్లు, వాణిజ్య, నివాస భవనాలు, ఇతర ప్రజా సౌకర్యాల కోసం వినియోగించనున్నారు. ఆటోమొబైల్స్, రవాణా పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, లోహాలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలను ఇక్కడ ప్రధానంగా ప్రోత్సహించనున్నారు. జాతీయ రహదారి 65కి సమీపంలో ఉండటం పరిశ్రమలకు రవాణా సౌకర్యా న్ని పెంచనుంది. ఇదే స్మార్ట్ సిటీలో హ్యుందాయ్ గ్రూప్ రూ.8,500 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్, రీసె ర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని శ్రీధర్ బాబు గత జూన్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మౌలిక వసతుల పనుల కోసం ఇంజనీరి ంగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ కాంట్రాక్టును జీవీపీఆర్-ఎన్ఆర్ఆర్ (జేవీ) సంస్థకు అప్పగించ డంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టుతో జహీరాబాద్‌ను ఒక ప్రధాన తయారీ కేంద్రంగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేస్తాం

-రైతులకు సంతోషించేలా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తా: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 20



దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సీతారామ ప్రాజెక్టు పంట కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు తమ సమస్యలను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువచ్చారు. సీతారామ ప్రాజెక్టు పంట కాలువల నిర్మాణం వల్ల తమ సాగుభూములు కోల్పోతున్న రైతులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. తమ భూములను ప్రాజెక్టు కోసం తీసుకోవడం వల్ల భవిష్యత్‌లో తమ జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని, ప్రభుత్వం నుంచి అందే పరిహారం, పునరావాసం తదితర అంశాల్లో తమకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రైతుల సమస్యలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఓపికగా విని, వారి వినతులను పరిశీలించారు. ప్రాజెక్టు అభివృద్ధి కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన ఆర్థిక సహాయం, పరిహారం రైతులు సంతోషించే విధంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులతో మాటాడి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు న్యాయబద్ధమైన పరిహారం అందేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతులు మెరుగుపడి రైతులకు భవిష్యత్‌లో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అదే సమయంలో ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిహారం నిర్ణయం మరియు ఇతర అంశాల్లో రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను స్వయంగా విని, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి వినాయకుడి ప్రతిష్ఠతోనే పర్యావరణ పరిరక్షణ

-మట్టి వినాయకుడిని పూజిద్దాం..
-పర్యావరణాన్ని కాపాడుదాం

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 20



వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని విజయమారుతిశర్మ సిద్ధాంతి పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వల్ల చెరువులు, వాగులు, నదులు కలుషితమై జలచరాలకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా భక్తితో పాటు ప్రకృతిని కూడా కాపాడినవారమవుతామని తెలిపారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో పర్యావరణానికి హాని తక్కువగా ఉంటుందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలంటే ఇటువంటి మార్పులు ప్రతి గ్రామంలోనూ రావాలని అన్నారు. గ్రామాల్లో వినాయక మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మట్టి వినాయకుడిని పెట్టినచోటే తాను పూజ చేయిస్తానని, అదేవిధంగా గ్రామ పెద్దలు కూడా మట్టి వినాయకుడినే ఏర్పాటు చేసే వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. "మార్పు ఒక్కరోజులో రాదు.. మన ఆలోచన మారితేనే సమాజంలో మార్పు వస్తుంది. భక్తి పేరుతో ప్రకృతిని నాశనం చేయకుండా, భక్తితోనే పర్యావరణాన్ని కాపాడుదాం" అని విజయమారుతిశర్మ సిద్ధాంతి అన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి వినాయక మండలి ఈ సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఈ వినాయక చవితి నుంచి 'మట్టి వినాయకుడు--పర్యావరణ పరిరక్షణ' అనే నినాదాన్ని ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-బోయినపల్లి లోని చౌక ధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక





ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో తహసీల్దార్ షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

# నంగునూరు ఎంపీడీఓగా సీహెచ్ శ్రీనివాస్

-విధుల్లో చేరి బాధ్యతల స్వీకారం
-సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ) సీ హెచ్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పెద్దపల్లి మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఆయనకు ఎంపీడీఓగా పదోన్నతి లభించడంతో సిద్ధిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు సిద్ధిపేట జిల్లా పరిషత్ సీఈఓ సి. రమేశ్ బీ1/698/2026 నంబర్ ద్వారా ఈ నెల 17న ఉత్తర్వులు జారీ చేసి, శ్రీనివాస్‌ను నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించారు. దీంతో ఆయన గురువారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో విధుల్లో చేరి, ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించిన ప్రభాకర్‌రావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంగునూరు మండల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానన్నారు. నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ శ్రీనివాస్‌ను నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం, ఖానాపూర్ ఉపసర్పంచ్ రమేశ్, సిద్ధన్నపేట కాంగ్రెస్ నాయకుడు పంగ రాజశేఖరరెడ్డి తదితరులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):



స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అచ్చిన సత్తయ్య మాట్లాడుతూ నవభారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అందించిన విశేష సేవలను కొనియాడారు. యువతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సాంకేతిక రంగం అభివృద్ధికి, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఆయన దూరదృష్టి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం, బీసీ సెల్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, మండల నాయకులు గౌరబోయిన సంపత్, బాగు శ్రీకాంత్ యాదవ్, దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, బస్వరాజు రాములు, పంగ రాజశేఖర రెడ్డి, భూమయ్య, సురేశ్, శేఖర్, మైసయ్య, ఏజాస్ తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

# కేంద్ర పథకానికి రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ ఇవ్వొద్దు



కొడంగల్/దుద్యాల :

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) కింద అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న ఉచిత రేషన్ బియ్యం విషయంలో ప్రజలకు వాస్తవాలను స్పష్టంగా తెలియజేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర పథకం ద్వారా అందుతున్న రేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం తన పథకంగా ప్రచారం చేసుకోవడం సరికాదని వారు ఆరోపించారు. రేషన్ స్మార్ట్ కార్డులపై ప్రధానమంత్రి ఫొటో లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు స్థానిక తహసీల్దార్ (ఎంఆర్ఓ)కు ఫిర్యాదు చేశారు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల పాత్రపై లబ్ధిదారులకు స్పష్టమైన సమాచారం అందించాలని, సంక్షేమ పథకాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుద్యాల మండల అధ్యక్షుడు పుర్ర నారాయణ, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, శ్వేత గౌడ్, గోవింద్‌రాజ్, నరేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటేష్, విశ్వనాథం, నర్సింలు, రవీందర్ నాయక్, బలరాజ్, బాలకృష్ణ, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగు పై రైతులతో అవగాహన సదస్సు

-వర్షా బావ పరిస్థితుల దృష్ట్యా రైతులు సంప్రదాయ పంటలు వేసుకోవాలి.
-మండల వ్యవసాయ అధికారి. నవీన్.



వెంకటాపురం (నూగురు). ఆగస్టు 20. తెలంగాణ పత్రిక :

వెంకటాపురం మండలం పాత్రాపురం రైతు వేదికలో పంటల వైవిధ్యీకరణ -ఆరుతడి పంటల సాగు అనే అంశం మీద మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న ఏల్నినో . -వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా రైతులు సాంప్రదాయ పంటలైన వరి,మొక్కజొన్న బదులుగా పెసర, మినుము, అలసందలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాల్సిందిగా సూచించారు... సాంప్రదాయ పంటలతో పోలిస్తే వీటిని తక్కువ నీటితో పండించవచ్చని తెలిపారు... ప్రభుత్వం సూచించిన ఏడు సన్నవరి రకాలు సాగు చేసిన రైతులు ఎవరైనా ఉంటే బోనస్ కోసం డీలర్ల దగ్గర తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ పొందలేరని మరొకసారి విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశంలో మండల రైతులు,ౘాజూా లు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ముధోల్:20ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో భారత మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీ.పోతన్న యాదవ్,మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలను, ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఏజాజోద్దీన్, ఆరిఫోద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు విశ్వంబర్,నాయకులు సూర్యం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సంజు,విట్టల్ కాంబ్లే, మగ్దమ్,వంశీ, అఫ్రోజ్ ఖాన్, బషీర్, ఇమ్రాన్ ఖాన్,అనిస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడల్లో మెరిసిన శిశు మందిర్ విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



ముధోల్:20ఆగస్టు(తెలంగాణ పత్రిక)

రాష్ట్రస్థాయి క్రీడల్లో శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి క్షేత్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధాన చార్యులు సారథి రాజు గురువారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహబూ బ్ నగర్ లో ఈనెల 16,17, 18న జరి గిన రాష్ట్రస్థాయి పోటీల్లో సంగొల్ల సహస్ర లాంగ్ జంప్ తృతీయ, ఖోఖో, వాలీ బాల్ బాలికల జుట్టు ద్వితీయ,రుమ్మొల్ల యోగిత 100, 400 మీ.ల పరుగు పందెం లో ద్వితీయ,జాదవ్ పూజ - లాంగ్ జంప్, 200 మీ.ల పరుగు పందెం లో ద్వితీయ,ముత్యాలొల్ల నీరజ్ - రిలే పరుగు పందెంలో ద్వితీయ, బొడ్డొల్ల సాత్విక - 800, 1500 మీ. ల పరుగు పందెంలో ద్వితీయ, కోరి సాత్విక- 3000 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ,భోస్కే సాధన- 600 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ,సిర్పూర్ సారిక- జావెలిన్ త్రో, రిలే లో ద్వితీయ, భూషోల్ల వీణ - 400 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో గెలుపొందారు. దీంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులకు విభాగ్ కార్యద ర్శి సరుకొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ శ్రీ కలిమహంతి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్,పాఠశాల కార్య దర్శి వేదపాఠక్ నిశికాంత్, సభ్యులు కంది దత్తాత్రి గారి చేతుల మీదుగా మెడల్స్, మెమోంటోలు అందించారు. దీంతో విద్యార్థులకు మెలుకువ లు, కృషి చేసిన పీఈటి కైలాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ఆడిటర్ ఆకుల దిగంబర్, విజ్ఞాన మేలా ప్రముఖ్ కొండూరు నరేష్, ఆచార్యులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన దండు నర్సయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్ హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీశ్‌రావు ఆదేశాల మేరకు నర్సయ్య కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలిచిన హరీశ్‌రావుకు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, కోల మహేందర్‌గౌడ్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్, ఉపసర్పంచ్ కోల శ్రీధర్‌గౌడ్, కోల సతీష్‌గౌడ్, దేవులపల్లి కనకయ్య, బడే రాజయ్య, వార్డు మెంబర్ ఆరె శ్రీనివాస్, దండు ఆంజనేయులు, జెల్ల మహేందర్, రాగుల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, బీఆర్ఎస్వీ నాయకుడు దాసరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

ముధోల్:20ఆగస్టు(తెలంగాణ పత్రిక)

దొంగతనం కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ముధోల్ సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ని నాలసబ్ గల్లీకి చెందిన జైపాల్ సులభంగా డబ్బులను సంపాదిం చాలని దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 18న మధ్యాహ్నం శ్రశీగారే శంకర్ ఇంట్లో ప్రవేశించి బీరువా ను పగలగొట్టి ఒక జత కమ్మలు (2.26 గ్రాముల బంగారం), రూ .1000 డబ్బులను చోరీ చేశాడు. గురువారం జైపాల్ ను పోలీసులు అరెస్టు చేసి దొంగతనానికి ఉపయోగించిన కట్టింగ్ ప్లేయర్, టెస్టర్ ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. గ్రామస్తులు ఇంటి ముందర, దుకాణాల యజమానుల సీసీ కెమెరాలను ముందస్తు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత







-మహిళా సంఘాల సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు

-బోయినిపల్లి పీహెచ్‌సీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక

మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మహిళా సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఏర్పాటు కేవలం రుణాలు అందించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకే పరిమితం కాదని, మహిళల గుర్తింపు, సంక్షేమం, సాధికారతతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు కుటుంబంలోని అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తూ పిల్లల ఆరోగ్యం, కుటుంబ అవసరాలపై ఎంతో శ్రద్ధ చూపుతారని, అయితే చాలాసార్లు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై తగినంత శ్రద్ధ చూపరని పేర్కొన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అందువల్ల ప్రతి మహిళ తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేశంలో అనేక మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని కలెక్టర్ తెలిపారు. మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని, ఎదుర్కొంటున్న సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ప్రభుత్వం స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియను ఈ-ఆరోగ్యం యాప్ ద్వారా నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘాల సభ్యులందరికీ 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పరీక్షల ఫలితాలను మొబైల్ ఫోన్‌కు మెసేజ్ ద్వారా పంపిస్తారని, రిపోర్టులను వైద్యులను సంప్రదించి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు చికిత్స అవసరమని సూచించినప్పుడు తప్పనిసరిగా చికిత్స ప్రారంభించాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మొదటి దశలో జిల్లాలోని బోయినిపల్లి, వేములవాడ, వీర్నపల్లి, కోనరావుపేట, తంగళ్లపల్లి మండలాల్లో మహిళా సంఘాల సభ్యులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలిదశలో బోయినిపల్లి మండలంలో కార్యక్రమాన్ని ప్రారంభించామని, శుక్రవారం నుంచి మిగతా నాలుగు మండలాల్లో కూడా పరీక్షలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. బోయినిపల్లి మండలంలోని 31 విలేజ్ ఆర్గనైజేషన్ల పరిధిలో 819 స్వయం సహాయక సంఘాల్లో 9,424 మంది సభ్యులు ఉన్నారని, వారందరికీ దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ 50 మంది మహిళా సంఘాల సభ్యులకు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆరోగ్య పరీక్షల సమయంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు గ్రామైక్య సంఘాల భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. మహిళలు సమూహాలుగా ఏర్పడి వ్యాపారాలు నిర్వహించేందుకు, కొత్త యూనిట్లు స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పంచ్ మోహన్, మండల ప్రత్యేక అధికారి శరత్, తహసీల్దార్ షరీఫుద్దీన్, వైద్యులు, వైద్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలే స్ఫూర్తి

-సాదుల పవన్ కుమార్, ఎం డీ ఇమ్రాన్

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):



భారత మాజీ ప్రధాని, దివంగత భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఆయనకు నివాళు లర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్, ఎం డీ ఇమ్రాన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని చెప్పారు. నూతన సాంకేతికతను ప్రోత్సహిస్తూ భవిష్యత్ భారతదేశానికి బాటలు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి దేశంలోనే పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. యువతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దేశాన్ని ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లేందుకు ఆయన అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విప్లవం వేగంగా విస్తరిస్తున్న సమయంలో భారత్ కూడా ఆ మార్పులో ముందుండాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ పనిచేశారని అన్నారు. ముఖ్యంగా కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో సాంకేతిక విప్లవానికి బలమైన పునాది వేసిందని తెలిపారు. సమాచార సాంకేతికతను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని సాదుల పవన్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే రాజీవ్ గాంధీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్, గొట్టం రంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్రచారి, శివరాత్రి మైసయ్య, బీసీ సెల్ జిల్లా సమన్వయకర్త బొల్లు సంజీవ్, సదానందం, బోజు రాములు, రాజు, మహేశ్, భాను, సందీప్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు.

# బోయినిపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

-దేశ ప్రగతికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుపీన్ యాదవ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక



దేశ మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుపీన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తడగొండ చౌరస్తా వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుపీన్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి, కంప్యూటర్ యుగానికి రాజీవ్ గాంధీ నాంది పలికారని అన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించడంతోపాటు స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ ప్రగతికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు, చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి సామూహికంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రమణరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, స్థానిక సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఏనుగుల కనుకయ్య, జంగా అంజయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక





-ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోయినిపల్లి మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రమేష్, మండల కో-కన్వీనర్ మల్లారపు చందు, వినోద్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా చంద్రగిరి జాను, ఉపాధ్యక్షులుగా గంగాధర రాజయ్య, రోమాల సాగర్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వినయ్, అధికార ప్రతినిధిగా తుంగపల్లి శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా బూరుగు ప్రవీణ్, గంగాధర ఆనందం, మేక మల్లయ్య, గంగాధర కొత్తూరి మల్లేశం, మల్లయ్య, గంగాధర లచ్చయ్య, రైకంటి ఎల్లయ్య, ఆరేపల్లి దుర్గయ్య, దొమ్మటి మల్లయ్య తదితరులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, సామాజిక న్యాయం సాధనకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

-చేయూత పథకంపై విస్తృత అవగాహన కల్పిస్తున్న వేముల మార్కండేయులు

-తారకరామనగర్‌లో ఉచితంగా దరఖాస్తు ఫారాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు కోరారు. వితంతువులు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, పైలేరియా బాధితులు, ఒంటరి మహిళలు తదితర అర్హులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీల ద్వారా, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ పొందని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని తారకరామనగర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రజలకు ఉచితంగా సుమారు 50 దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. పింఛన్ లేని నిరుపేదలు, ఎలాంటి ఆదాయ ఆధారం లేని కుటుంబాలకు ప్రభుత్వ పింఛన్లు జీవన భృతిగా ఎంతో ఉపయోగపడతాయని మార్కండేయులు తెలిపారు. సిరిసిల్ల వంటి వస్త్ర పరిశ్రమ ప్రాంతంలో అనేక మంది చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికులు వృద్ధాప్యం, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని అన్నారు. భర్తను కోల్పోయిన మహిళలు,



దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధాప్యంలో ఉన్న నేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పింఛన్లు సామాజిక భద్రతగా నిలుస్తాయని పేర్కొన్నారు. "పింఛన్ దానం కాదు.. అర్హులకు సామాజిక భద్రతలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న హక్కు" అనే భావనతో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు ఫారాలు ఎక్కడ లభిస్తాయి, ఎలా నింపాలి, ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు జత చేయాలి, ఎక్కడ సమర్పించాలి అనే అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కొంతమంది అర్హులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోవడం లేదా దరఖాస్తు విధానం తెలియకపోవడం వల్ల పింఛన్లకు దూరమవుతున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలు అందించడంతోపాటు అవసరమైన సూచనలు, కౌన్సెలింగ్ అందిస్తున్నామని చెప్పారు. భారత్ నిర్మాణం వాలంటరీ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి దరఖాస్తు ఫారాలను ముద్రించి, ఈ నెల 31 వరకు సిరిసిల్ల పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మార్కండేయులు తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌లు



లేని వారు, ప్రభుత్వ పథకాలపై సమాచారం తెలియని నిరుపేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులను గుర్తించి వారికి సహకరించాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, రుణ సంఘాలు, గ్రామ పెద్దలపై ఉందని అన్నారు. పింఛన్‌కు అర్హత ఉన్న ప్రతి కార్మికుడు, నిరుపేద కుటుంబం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, మారుమూల గ్రామాల్లోని అర్హులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా విస్తృత ప్రచారం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జాతీయ సేవాదళం కన్వీనర్ తవటం రాజలింగం, ముదతనపల్లి భాగ్య, మంగళపల్లి భారతవ్వ, యశోద తదితర మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తాయని వారు పేర్కొన్నారు. పింఛన్లకు సంబంధించిన మరిన్ని వివరాలు, దరఖాస్తు విధానం కోసం హెల్ప్‌లైన్: 9948394061ను సంప్రదించవచ్చని వేముల మార్కండేయులు తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

-ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి.. SBTET (స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ )ను బలోపేతం చేయాలి

-SFI జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్‌లీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక




తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు తోపులాట చోటుచేసుకుంది. అనంతరం విద్యార్థుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటి బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం ఆందోళనకరమన్నారు. ఇలాంటి విధానాల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. జీ.ఓ. ఎం.ఎస్. నెం.97/2026లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్లే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. హైబ్రిడ్ విధానం లేదా ప్రైవేటీకరణకు ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను అప్పగించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (సాదీజు) కీలకమైన సంస్థ అని, దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని ప్రశాంత్ అన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న శక్తి పాలసీ వల్ల విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలపై స్పష్టత లేకుండా పోతుందని, సాదీజు పరిధిలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, వర్క్ షాప్‌లు, హాస్టళ్లు, భవనాలు, అవసరమైన పరికరాలు, బోధనా సిబ్బందిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ అధ్యాపకులు, సిబ్బందికి ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని కోరారు. విద్యార్థులపై ఫీజుల భారం పెంచకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాణ్యమైన అధ్యాపకులు, ఆధునిక ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కరిక్యులమ్‌ను రూపొందించడంతోపాటు పాలిటెక్నిక్ అనంతరం ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలోకి వెళ్లేందుకు విద్యార్థులకు సరైన అకాడమిక్ ప్రమాణాలు, అవకాశాలు కల్పించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాలతో ప్రభుత్వం చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను కాపాడుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని అన్నారు. జాతీయ విద్యావిధానం-2020లోని విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే జీ.ఓ. నెం.97ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ, నాయకులు సాయిరాం, రషీద్, ముబారక్, జశ్వంత్, సాయితేజ, విజయ్, బాలాజీ, ఆదిత్య, రేహాన్, మానస, అభిజ్ఞ, సంజన, ప్రణీతతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరయ్య మృతిపై లక్ష్మణ్ బాబు సంతాపం



మంగపేట,ఆగస్టు,20(తెలంగాణ పత్రిక)

మంగపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ తండ్రి తోట వీరయ్య మృతి చెందడంతో ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోట వీరయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తోట రమేష్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తోట వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ కష్ట సమయంలో తోట రమేష్ కుటుంబానికి భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని లక్ష్మణ్ బాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

-ఆగస్టు 22,23,24న మేడ్చల్ జిల్లా చెంగిచర్ల లో జరిగే మహాసభకు గొర్రెల కాపరులు తరలిరండి.

-సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తుషాకుల లింగయ్య.

గొర్రెల, మేకలు పెంపకం దారులు 4వ మహా సభ సుజాత నగర్ లోని చింతలపూడి సత్యం భవనంలో మల్లె బోయిన లింగయ్య అధ్యక్షతన జరిగింది. జియంపియస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 20 మండలాల నుండి కురుమ, గొల్ల గొర్రెల కాపర్లు హాజరు అయినారు. అదేవిధంగా రాష్ట్రం నుండి పలువురు నాయకులు కూడా హాజరు అయినారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తుషాకుల లింగయ్య మాట్లాడుతూ ఆగస్టు 22,23,24న మేడ్చల్ చెంగిచర్ల లో జరిగే మహాసభలను జయప్రదం చేయండి. రెండవ విడత గొర్రెలు పంపిణీ వెంటనే అమలు చేసి లబ్ధిదారులు ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని అదేవిధంగా గొర్రెలు,మేకలు పెంపకానికి బ్యాంకు నుండి రాయితీ రుణాలు ఇవ్వాలని అన్నారు. గొర్రెలు కాపర్లు చనిపోతే వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు1016,559 జీవోలను అమలు చేసి చెరువు కట్లు పైన తుమ్మ చెట్లు వేసి గొర్రెలు మేతకు ఇవ్వాలి. గొర్రెలు,మేకలకు జనవరి నెలలో మందులు ప్రభుత్వం పంపిణీ చేయాలి చదువుకున్న నిరుద్యోగ యువతకు 30 లక్షలతో గొర్రెల ఫామ్ ఏర్పాటు చేయాలి ఫారెస్ట్ భూముల్లోకి గొర్రెలను మేతకు అనుమతించాలి 50సం,, రాలు దాటిన గొర్రె కాపరలకి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొండబోయిన వెంకటేశ్వర్లు జంగిలి వెంకటరత్నం మంచాల సారయ్య మల్లెబోయిన లింగయ్య బచ్చలికూర శ్రీనివాస్ జూనుమాల నాగేష్ గాలి రామారావు బొల్లి సత్యనారాయణ పేరం కృష్ణయ్య కుమ్మరికుంట్ల సాంబ చేతుల పరమయ్య మర్రి మల్లిఖార్జునరావు నూకల సురేష్ రాసబంటి కోటేశ్వరావు రాసబంటి సాంబయ్య తెల్లమేకల వెంకటేశ్వర్లు పుచ్చకాయల లక్ష్మినారాయణ ఎనుముల మల్లేష్ ఎనుముల ప్రభాకర్ బట్టా రామారావు కాట్రేవుల మల్లయ్య జక్కుల రాజు కంపాసాటి వీరభద్రం మార్తి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



కామారెడ్డి, ఆగస్టు 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరిపేట గ్రామానికి చెందిన రంగు నారగౌడ్ కుమారుడు రంగు లింగగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి నారగౌడ్ కుమారుడు లింగగౌడ్ కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి లక్ష్మి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాన్ని తక్షణమే అమలు చేయాలి..కట్ట రాజన్న

-ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (తెలంగాణ పత్రిక)

చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనిసవేతనంగా ఉండాలని,కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టి యు సి ఐ జాతీయ కమిటి పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోనీ, గాంధీ పార్క్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ. చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని,కార్మికులు వారి కుటుంబాలు కేవలం పేదరికంలో జీవించే స్థాయిలో దానిని నిర్ణయించకూడదని,టి యు సి ఐ గా కోరుతున్నామన్నారు. కార్మికుని ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారి ఆరోగ్యం పని సామర్థ్యం,గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి సరిపోయేలా ఉండాలని అన్నారు. ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా మే 2026 నాటికి నెలకు 39,373/- రూ.లను అవసరాల ఆధారిత కనిసవేతంగా టి యు సి ఐ నిర్ణయించిందని తెలిపారు. కాబట్టి దీనినే కనీస వేతనంగా అమలు చేయాలని ఆర్థిక ద్రవ్యోల్బణం నుండి కార్మికుల కొనుగోలు శక్తిని రక్షించడానికి తగిన వీడిఏ ను జోడించాలని టి యు సి ఐ ప్రతిపాదిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అవసరాల ఆధారిత కనీస వేతన సూత్రాన్ని నిజాయితీగా అమలు చేయాలని టి యు సి ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్మికులు వారి కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఈ అంశానికి తగిన,అత్యవసర ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు బక్కన్న,జిల్లా కార్యదర్శి రామలక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న, సహాయ కార్యదర్శి గఫూర్, జిల్లా నాయకులు కె.లక్ష్మి, వి.గోదావరి, ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్,టి యు సి ఐ నాయకులు గంగామని, రవి, రేష్మా, లింగన్న,పోశెట్టి, మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ట్రాఫిక్ గేట్ 209-ఏ

-(ఫ్రోబెల్ స్కూల్) వద్ద అండర్‌పాస్ బ్రిడ్జ్ నిర్మించండి
-జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్



కామారెడ్డి, ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధ్యక్షతన ఈరోజు సికింద్రాబాద్ రైల్ నిలయంలో ఎస్ సి ఆర్ పరిధిలోని పలు రాష్ట్రాలకు చెందిన ఎంపీ లతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ హాజరై కామారెడ్డి జిల్లా రైల్వే సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు.సమావేశానికి ముందు కామారెడ్డి రైల్వే స్టేషన్ మాస్టర్ తో మాట్లాడి జిల్లా అవసరాలను తెలుసుకున్నారు. స్టేషన్ మాస్టర్ తెలిపిన అంశాలను జిఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. కామారెడ్డి ట్రాఫిక్ దగ్గరవెంటనే అండర్‌పాస్ బ్రిడ్జ్ నిర్మించాలని ఎంపీ డిమాండ్ చేశారు. గేట్ కు అవతల వైపు కలెక్టర్, ఎస్ పి, రిజిస్ట్రేషన్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ తో పాటు అనేక కార్యాలయాలు ఉండటంతో వేలాది మంది ప్రజలు ఈ గేట్ ద్వారా రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. రైల్వే నిబంధనల ప్రకారం ఉప్పల్వ స్టేషన్ నుండి రైలు దాటగానే గేట్ పడుతుండడంతో 25-30 నిమిషాలు ఆగాల్సి వస్తుందని, దీనితో ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అదేవిధంగా నిజామాబాద్ - కాచిగూడ డెమో రైలు నెం.77643 ను బిక్కనూర్ లో ఆపాలని కూడా విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తిప్పాపూర్ గ్రామంలోని రైల్వే స్టేషన్ ను పూర్తి స్థాయిలో సెంట్రల్ రైల్వే శాఖ అధీనంలోకి తిస్కొని మరింత అభివృధి చేస్తూ,కాచిగూడ టు నిజామాబాద్ ట్రైన్(77602) తిప్పాపూర్ లో ఆగేలా చూడాలని అన్నారు. ఎంపీవినతికి డి ఎం సానుకూలంగా స్పందించి తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

-నిరుద్యోగ భృతి అందించాలి.. యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి
-సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, అయితే 12 సంవత్సరాలు గడిచినా ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం కుల, మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్ని స్తోందని ముషం రమేష్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై యువతలో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలను, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగ భృతిని అమలు చేయడంతోపాటు యూత్ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో నిరుద్యోగులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు అన్నల్దాస్ గణేష్, సూరం పద్మ, గురజాల శ్రీధర్, మల్లారం ప్రశాంత్, జిల్లా నాయకులు రామంచ అశోక్, ఎలిగేటి రాజశేఖర్, గాంతుల మహేష్, సుద్దాల సురేష్, దాసరి రూప, ఆడెపు రజిత, లక్ష్మి, శివ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటల.డిజిటల్ సర్వే పై అవగాహన కార్యక్రమం వీక్షణ

ఓదెల ఆగస్టు 20 తెలంగాణ పత్రిక





కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న " డిజిటల్ పంట సర్వే " పై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ, క్షేత్ర స్థాయి సర్వేయర్స్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గుండ్లపల్లి రైతు వేదిక లో వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, రైతు సోదరులు ఈ వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటలను డిజిటల్ క్రాప్ సర్వే చేయించుకోవాలి అని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి క్షేత్ర స్థాయి సర్వేయర్ ఉంటారు అని . సర్వేయర్ మీ గ్రామానికి వచ్చినపుడు ప్రతి రెవెన్యూ సబ్ డివిజన్ సర్వే నెంబర్ లో ఉన్న పంట వివరాలు నమోదు చేసుకోవాలి. క్షేత్ర స్థాయి లో సర్వేయర్, సర్వే నంబర్ సబ్ డివిజన్ పరిధి లో 20 మీటర్ లో దగ్గరకి వెళ్ళినపుడు మాత్రమే ఆ పంట వివరాలు ఆన్లైన్ లో డిజిటల్ గా నమోదు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్ లో ఉన్న ప్రతి పంట సర్వే చేయడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులు వారికి సంబంధించిన ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్ లో పంట వివరాలు సర్వేయర్ దగ్గర నమోదు చేసుకోవాలి అని సూచించారు. డిజిటల్ పంట సర్వే లో నమోదు కాని రైతుల కు పంట కొనుగోళ్ల సమయం లో ఇబ్బందులు ఉంటాయి అని తెలిపారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

-సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతకు కొత్త ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, ఓటరు నమోదుకు సంబంధించిన ఫారాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ఆయన దేశంలో కంప్యూటర్, టెలికాం రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నేడు భారతదేశం ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతికి రాజీవ్ గాంధీ వేసిన బలమైన పునాదులు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజల పాలన బలోపేతం కావాలని, అధికార వికేంద్రీకరణ జరగాలని రాజీవ్ గాంధీ కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థలకు చట్టబద్ధత కల్పించడంతోపాటు స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి, మహిళలు రాజకీయాల్లోకి రావడానికి బాటలు వేశారని అన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరు రమాదేవి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్, కూరపాటి శ్రీశైలం, వెంగళ లీల, లక్ష్మీనర్సయ్య, గోలి రమణ, రాగుల జగన్, మంగ కిరణ్, వేముల రవికుమార్, నేరెళ్ల శ్రీకాంత్, వెంగళ అశోక్, శ్రీరాముల వెంకటేశం, బైరి ప్రభాకర్, వేముల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తరలింపును ఉపసంహరించుకోవాలి: సీఐటీయూ

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 20



దమ్మపేట: అంగన్‌వాడీ కేంద్రాలు ప్రజలు నివసించే ప్రాంతాల్లో అందుబాటులో ఉండటం వల్లే గర్భిణులు, బాలింతలు, పసిపిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ తెలిపారు. పేదలకు అనుకూలంగా ఉండే ప్రదేశాలను వదిలి, కేవలం ప్రైవేట్ అద్దె భవనాల్లో నడుస్తున్నాయనే నెపంతో ఈ కేంద్రాలను ఊరి చివరన ఉండే ప్రభుత్వ పాఠశాలలకు తరలించడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గురువారం ఐసీడీఎస్ అధికారిణి హేమసత్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ... పేద ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలనే ముఖ్య లక్ష్యంతోనే ఐసీడీఎస్ వ్యవస్థ ఏర్పడిందని గుర్తుచేశారు. మండలంలో చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు లేవని, సగానికి పైగా కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని చెప్పారు. కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగానే, శాశ్వత భవనాలు నిర్మించకుండా ఈ కేంద్రాలను పాఠశాలలకు తరలించాలని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నుంచి సర్క్యులర్ జారీ చేయడం సరికాదన్నారు. గ్రామాలకు చివర ఉండే పాఠశాలలకు కేంద్రాలను తరలిస్తే చిన్న పిల్లలు వెళ్లడం కష్టమవుతుందని, దాంతో వారికి మంచి నేర్చుకునే వాతావరణం ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. అలాగే, ఏడాది కాలంగా నిలిచిపోయిన అద్దె భవనాల బాకీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు గ్యాస్ సిలిండర్, కూరగాయల బకాయి బిల్లులను కూడా ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, జ్యోతి, జయ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించాలి









**- నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి**

నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణను జీవితంలో భాగంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం, అరవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకాలను పాటిస్తూ విద్యలో రాణించడంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మంద జానయ్య నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్ లెక్చరర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు మోడల్ జూనియర్ కళాశాల అనువైన వేదిక అని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ ఇంటర్మీడియట్, ఆరవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎ. శ్రీనివాస్, సి. హెచ్. రజని, శ్రీనివాస్, నర్సయ్య, సుధాకర్, పరశురాములు, రవీందర్‌రెడ్డి, స్వాతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# దమ్మపేటలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**
**-పనిచేయని వైద్య పరికరాలపై సీరియస్**
**- వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశం**
**-గురుకులంలో అపరిశుభ్రత, మెనూ అమలుపై మండిపాటు --- వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు**
**-మోడల్ సోలార్ గ్రామం పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన**



తెలంగాణ పత్రిక, దమ్మపేట, ఆగస్టు 20:

దమ్మపేట మండలంలో ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్వారిగూడెం పీహెచ్‌సీ, గండుగులపల్లి మోడల్ సోలార్ గ్రామం, మందలపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించి అధికారుల పనితీరును సమీక్షించారు. పీహెచ్‌సీలో పనిచేయని రక్త పరీక్షల యంత్రంపై ఆగ్రహం పట్వారిగూడెం పీహెచ్‌సీలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగుల వివరాలను కలెక్టర్ పరిశీలించారు. సుమారు రూ. 3 లక్షల విలువైన రక్త పరీక్షల విశ్లేషణ యంత్రం ఏడాది కాలంగా పనిచేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పరికరం మరమ్మతులకు చర్యలు తీసుకోకపోవడంపై అధికారులను ప్రశ్నిస్తూ, ప్రభుత్వ ఆస్తుల విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పనిచేయకుండా ఉన్న వైద్య పరికరాలన్నింటినీ గుర్తించి, తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సోలార్ గ్రామం పనులు వేగవంతం చేయాలి అనంతరం గండుగులపల్లిలో కొనసాగుతున్న మోడల్ సోలార్ గ్రామం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 424 గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 242 ఇళ్లలో పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన ఇళ్లలో పనులను వేగవంతం చేసి, గ్రామాన్ని ఆదర్శవంతమైన సోలార్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. గురుకులంలో అపరిశుభ్రతపై మండిపాటు మందలపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో డిజిటల్ తరగతి గదులు, భోజనశాల, వంటగది, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ నెలకొన్న అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని పరిశీలించి, మెనూ అమలులో నిర్లక్ష్యంపై అధికారులను నిలదీశారు. పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థులకు భోజన సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా నాణ్యత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో శిక్షణ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తహసీల్దార్ మద్దినేని మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు సందర్భంగా శరీర అవయవదానాలకు అంగీకార పత్రశీ



ఓదెల ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

మరణానంతరం మరో జీవితానికి వెలుగు– అవయవ శరీరదానానికి గడ్డం సునీత అంగీకారం పుట్టిన రోజున స్ఫూర్తిదాయక నిర్ణయం . అభినందించిన గ్రామ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ అవయవ దాన అంగీకార పత్రం ఇవ్వడం జరిగినది. మనిషి జీవితం ముగిసిన తర్వాత కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని నిరూపిస్తూ గడ్డం సునీత తల్లిదండ్రుల అనుమతితో ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని, వారి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలోసదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి ప్రతినిధులకు అందజేశారు.

**బూడిదగా మారే శరీరం.. మరొకరికి జీవనాధారం.**

“మరణించిన తర్వాత మన శరీరం బూడిదగా మారిపోతుంది. అదే అవయవాలు మరొకరి శరీరంలో ప్రాణం పోసి కొత్త జీవితాన్ని అందిస్తే అంతకంటే గొప్ప మానవసేవ ఏముంటుంది?” అని సునీత తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇటీవల ఓదెలలో నేత్ర అవయవ శరీరదానలపై కార్యక్రమాల స్ఫూర్తితో కూడా అవయవదానానికి అంగీకరించడం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తమ నిర్ణయం మరింత మందిని అవయవదానం వైపు నడిపించాలని ఆకాంక్షించారు.

**ఒక నిర్ణయం.. ఎన్నో కుటుంబాల్లో వెలుగు...**

సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ మెర్గ భీష్మాచారి, మండల అధ్యక్షులు కొండ్ర వేణు మాట్లాడుతూ.. అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన అవసరమన్నారు. ఒక వ్యక్తి తీసుకునే అవయవదాన నిర్ణయం అనేక కుటుంబాల్లో ఆశాకిరణంగా మారుతుందని తెలిపారు. గడ్డం సునీత కుటుంబం తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమన్నారు. “మన జీవితం ముగిసినా.. మన అవయవాలతో మరో జీవితం కొనసాగాలి” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు టి శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి వాసు మరియు ఓదెల టీం కొండ్ర వేణు.మెర్గ సారంగం క్యాతం.మల్లేశం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు జీడి నవీన్ కేతన్ వెంకటేశ్వర్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన లోచేరిన న్యాయవాది దేవేందర్ గౌడ్



కామారెడ్డి ,ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దేవేందర్ గౌడ్ గురువారం తెలంగాణ రక్షణ సేనలో చేరారు. గురువారంతెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవితమ్మ సమక్షంలో, కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి రవీందర్ గుప్త ఆధ్వర్యంలో దేవేందర్ గౌడ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి వేణు మాధవ్, రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల రహిత జిల్లాగా జగిత్యాలను తీర్చిదిద్దాలి




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 20

జగిత్యాల జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు నిర్ణయించారు. కలెక్టరేట్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణ, బాలల రక్షణ, విద్య, పునరావాసంపై సమీక్ష నిర్వహించారు. బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, పాఠశాలలకు దూరమైన పిల్లలను గుర్తించి తిరిగి విద్యలోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో జీరో డ్రాప్‌అవుట్, 382 బాల్యవివాహ రహిత గ్రామాలు లక్ష్యంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. టీజీఎస్సీపీసీర్ సభ్యురాలు చందన మాట్లాడుతూ బాలికలకు రక్షణతో పాటు విద్య, స్వావలంబన, వృత్తి నైపుణ్యాలు అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమేనని, బాలికలపై ఉన్న అభద్రతా భావాన్ని తొలగించాలని అన్నారు. గత రెండేళ్లలో ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా సుమారు 103 మంది కిశోర బాల కార్మికులను గుర్తించి రక్షించినట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతులకు కెరీర్ మార్గదర్శకత్వం, వృత్తి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా. ఆడెపు భాస్కర్, డి ఇ ఓ రాము, డీసీపీవో సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే



రాయికల్ మండల ఆగుస్టు 20(తెలంగాణ పత్రిక):

ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు.ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు,ఆధునిక భారతవానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు లౌవుడియా సురేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ, నాయకులు కోల శ్రీనివాస్,తంగేళ్ల రమేష్,పడిగెల రవీందర్, గన్నే రాజారెడ్డి, అచ్యుతరావు,బాపురపు నర్సయ్య,పిప్పోజి మహేందర్ బాబు, మున్ను, సుధావేణి మురళి,మరిపెల్లి శ్రీనివాస్, కటుకం రాజేశం, సామల్ల వేణు,మోహన్ రెడ్డి, లింగన్న, ఆరె శీను, కృష్ణ, భూమేష్, దీపక్,అనుమండ్ల చంద్ర తేజ,కాసవేని రాజేష్, జలపతి, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్,కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు ఎస్ఎఫ్ఐ

-డిప్లమా కోర్సులను ఐటిఐ --ఏటిసి లతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్ని కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

నిర్మల్: భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (వైఐఎస్ యు) పేరుతో తీసుకువస్తున్న విధానాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటిఐ--ఏటీసీ లతో అనుసంధానం చేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని అన్నారు. పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదని వారు అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ఎస్బిటిఈటి వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రభుత్వం నిలిపివేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ( నెఫ్ - 2020) ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని ఎస్ఎఫ్ఐ నాయకులు స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజనీరింగ్ విద్య మరియు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నం. 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల ఖాళీల భర్తీ మరియు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యకు అనుసంధానిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లమా విద్యను డీగ్రేడ్ చేసే విధానాలను తీసుకురావడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని ఎస్ ఎఫ్ ఐ నిర్మల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

# సన్న వరి విత్తనాల కొనుగోలు చేసిన రైతులు ఆన్‌లైన్ నమోదు

-తప్పనిసరి మండల వ్యవసాయ అధికారి రాజు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 20.

కోటగిరి మండలంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి రాజు పలు సూచనలు చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...క్రింద పేర్కొన్న 7 రకాల సన్న వరి విత్తనాలను విత్తన డీలర్ల వద్ద కొనుగోలు చేసిన రైతులందరూ తమ విత్తనాల కొనుగోలు వివరాలను సంబంధిత విత్తన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.

**ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిన 7 రకాల వరి :**



1. తెలంగాణ సోనా -- RNR-15048
2. సాంబా మసూరి -- BPT-5204
3. KNM-1638
4. HMT సోనా
5. జై శ్రీరామ్ -- JAI SHREERAM
6. WGL-44
7. KNM-7715

రైతులు తప్పనిసరిగా గమనించాల్సిన విషయం

పై 7 రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు తమ విత్తనాల కొనుగోలు వివరాలను సంబంధిత విత్తన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు.ఆన్‌లైన్ నమోదు చేయించుకోని రైతులకు సన్న వరి పంటకు సంబంధించిన ప్రభుత్వ బోనస్ కోల్పోయే అవకాశం ఉందన్నారు.

**ఆన్‌లైన్ నమోదు చివరి తేదీ: 30-08-2026**

రైతులు ఎటువంటి ఆలస్యం చేయకుండా, 30-08-2026 లోపు సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి తమ విత్తనాల కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని కోటగిరి మండల కేంద్రంలోని రైతులకు వివిధ గ్రామాల రైతులకు తెలియజేశారు .రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బోనస్‌కు సంబంధించిన అర్హతను కోల్పోకుండా జాగ్రత్త వహించలని రైతులకు కోరారు.

# గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి









-ఆగస్టు 22,23,24న మేడ్చల్ జిల్లా చెంగిచర్ల లో జరిగే మహాసభకు గొర్రెల కాపరులు తరలిరండి.

-సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తుషాకుల లింగయ్య.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 20

గొర్రెల, మేకలు పెంపకం దారులు 4వ మహా సభ సుజాత నగర్ లోని చింతలపూడి సత్యం భవనంలో మల్లె బోయిన లింగయ్య అధ్యక్షతన జరిగింది. జియంపియస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 20 మండలాల నుండి కురుమ, గొల్ల గొర్రెల కాపర్లు హాజరు అయినారు.అదేవిధంగా రాష్ట్రం నుండి పలువురు నాయకులు కూడా హాజరు అయినారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తుషాకుల లింగయ్య మాట్లాడుతూ ఆగస్టు 22,23,24న మేడ్చల్ చెంగిచర్ల లో జరిగే మహాసభలను జయప్రదం చేయండి. రెండవ విడత గొర్రెలు పంపిణీ వెంటనే అమలు చేసి లబ్ధిదారులు ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని అదేవిధంగా గొర్రెలు,మేకలు పెంపకానికి బ్యాంకు నుండి రాయితీ రుణాలు ఇవ్వాలని అన్నారు.గొర్రెలు కాపర్లు చనిపోతే వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు1016,559 జీవోలను అమలు చేసి చెరువు కట్లు పైన తుమ్మ చెట్లు వేసి గొర్రెలు మేతకు ఇవ్వాలి.గొర్రెలు,మేకలకు జనవరి నెలలో మందులు ప్రభుత్వం పంపిణీ చేయాలి చదువుకున్న నిరుద్యోగ యువతకు 30 లక్షలతో గొర్రెల ఫామ్ ఏర్పాటు చేయాలి ఫారెస్ట్ భూముల్లోకి గొర్రెలను మేతకు అనుమతించాలి 50సం,, రాలు దాటిన గొర్రె కాపరలకి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొండబోయిన వెంకటేశ్వర్లు జంగిలి వెంకటరత్నం మంచాల సారయ్య మల్లెబోయిన లింగయ్య బచ్చలికూర శ్రీనివాస్ జూనుమాల నాగేష్ గాలి రామారావు బోల్లి సత్యనారాయణ పేరం కృష్ణయ్య కుమ్మరికుంట్ల సాంబ చేతుల పరమయ్య మర్రి మల్లిఖార్జునరావు నూకల సురేష్ రాసబంటి కోటేశ్వరావు రాసబంటి సాంబయ్య తెల్లమేకల వెంకటేశ్వర్లు పుచ్చకాయల లక్ష్మినారాయణ ఎనుముల మల్లేష్ ఎనుముల ప్రభాకర్ బట్టా రామారావు కాట్రేవుల మల్లయ్య జక్కుల రాజు కంపాసాటి వీరభద్రం మార్తి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న విద్యాదాత సుభాష్‌రెడ్డికి ఘన స్వాగతం

కామారెడ్డి, ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




విద్యారంగ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్న విద్యాదాత, కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందినప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని బుధవారం స్వదేశానికి చేరుకున్నారు. అమెరికా తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఆయన 30 రోజులపాటు అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు ప్రజలతో మమేకమయ్యారు. పర్యటన అనంతరం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సుభాష్‌రెడ్డికి ఆయన అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికా పర్యటన విజయవంతంగా సాగిందని, అక్కడి తెలుగు సమాజంతో ఆత్మీయంగా గడిపిన అనుభూతి ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.విద్య, సామాజిక సేవా రంగాల్లో మరింతగా సేవలందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. యువతకు మెరుగైన విద్యా అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలు తనకు అందించిన ఆత్మీయత, గౌరవం మరువలేనిదని అన్నారు. సుభాష్‌రెడ్డికి స్వాగతం పలికిన వారిలో జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబీపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పర రవీందర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, అశోక్‌గౌడ్, జనగామ ఉప సర్పంచ్ పాత స్వామి, నారాయణరెడ్డి, శేఖర్, మోకాల హనుమంత రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బోదాసు సాయికుమార్, సిహెచ్ రవి, సిద్ధరామిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనతో కలిసి ఫొటోలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# భీమేశ్వర ఆలయం లో లడ్డు కౌంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో

వేములవాడ, ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలోని లడ్డు కౌంటర్‌ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) ఏల్. రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లడ్డు, పులిహోర ప్రసాదాల నాణ్యతను పరిశీలించి, భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందేలా ఎల్లప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కౌంటర్లలో పారిశుద్ధ్య పరిస్థితులు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అదేవిధంగా, లడ్డు, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేసిన భక్తులను, చిన్నపిల్లలను స్వయంగా పలకరించి ప్రసాదాల నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను సైతం స్వీకరించారు.డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన ఈవో, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్ సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటిస్తూ ఐడీ కార్డు ధరించాలని సూచించారు.ఈ తనిఖీలలో డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నులిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరణ ధృవీకరణ పత్రం అందజేసిన సర్పంచ్ కనికిరెడ్డి సతీష్

ఓదెల ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

ఓదెల సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ మృతుల ఇంటికి వెళ్లి మరణ ధ్రువీకరణ పత్రం అందించారు ఇటీవల కాలంలో మరణించిన గడ్డం గురవయ్య కుటుంబ సభ్యులకు సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కుమారుడు కుమార్ మాట్లాడుతూ మా కుటుంబం తండ్రి మరణించిన బాధలో ఉండగా సర్పంచ్ మరియు పాలకవర్గం కుటుంబ సభ్యులను పరామర్శించి వారే స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రం ఇవ్వడం చాలా సంతోషకరమని సర్పంచ్ కి మరియు పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్,వార్డ్ సభ్యులు కొండ్ర లక్ష్మణ్ మరియు సదా ఆట ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ బిష్మాచారి డాక్టర్ వేణు గడ్డం సురేష్,మహేష్ మృతుని కుమారుడు కుమార్తెలు బంధువులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
శుక్రవారం
ఆగస్టు 21 2026
కరీంనగర్



# వరలక్ష్మివ్రతం,ధనం కోసం కాదుమోక్షప్రా ప్తి దాగి ఉంది

-ఉమాశేషారావు లెక్చరర్

కామారెడ్డి ,ఆగస్టు 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అలంకారం,ఆర్భాటం కాదు ముఖ్యం,భక్తి ముఖ్యం.నేడే వరలక్షమి వ్రతం! నేడే వరలక్షమి వ్రతం.దాని ప్రాధాన్యతను వివరించిన లెక్చరర్ ఉమాశేషారావు వైద్య. అష్టలక్ష్ములలో వరలక్ష్మి ప్రత్యే కమైన శ్రవణమాసంలోపౌర్ణమి కి ముందు రెండవ శు క్రవారం ఇది వస్తుంది. వరాలను ఇచ్చు తల్లి కనక దీనికి వరలక్ష్మి అని పేరు వచ్చింది. వరలక్ష్మి సాక్షా త్తు శివుడు పార్వతి కోరిక మే రకు వివరించిన కథ వృత్తాంత మే వరలక్ష్మి కథకు నాంది, ఆ కథ ఈ విధంగా ఉంది.పార్వతి దేవి భూలోకంలో ఉన్న స్త్రీల యొక్క కష్టాలు తొలగడానికి ఏదైనా ఉపాయం ఉంటే చెప్ప మని శివున్నిప్రార్థించగాశివుడు చెప్పిన వ్రతమే వరలక్ష్మీ వ్రతం. పూర్వము మగధ రాజ్యమున ఉండిన నగరమను పురము కలదు.అది బహుసుందరమై న పట్టణం అందు చారుమతి అను ఒక సాధ్వి కలదు. ఆమె సద్గుణములకు వచ్చిఆదిలక్ష్మి స్వప్నంలో ప్రత్యక్షమై మీ సద్గు ణములకు మెచ్చుతిని నీకు కావలసిన వరములను నొస గు తలంపు నాకు కలిగెను. కా వుననీవుశ్రావణపౌర్ణమిముందు వచ్చేశు క్రవారం నాడు వర లక్ష్మీవ్రతముచేయుము, అప్పు డు నీవు కోరిన కోరికలనుతీర్చే దాని మాయమయ్యాను, తెల్ల వారిన వెంటనే తనకు కలిగిన స్వప్నం గురించి భర్తకు వివరిం చగా సంతోషించి ఆమె నావ్రత ముచేయుటకుప్రోత్సహించెను ఆసప్న వృత్తాంతము తెలిసిన ఆ పట్టణస్త్రీలు శ్రావణమా సం




కొరకుఎదురుచూస్తుండరి. అం తలో శ్రావణం వచ్చెను అంత ట చారుమతి వారందరితో క లిసి నిర్ణీత దినమున స్నానా ధులు ఆచరించి ఒకచోట ఆవు పేడతో అలికి బియ్యంతో మం టపం ఏర్పరిచి మఱ్రిచిగుళ్ళు మొదలగు పంచ పల్లవులతో కలశం ఏర్పరిచి అందు వర లక్ష్మిని అవహనము చేసి సాయంత్రమైనంత అధిక భక్తి తోలక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయాంశ్రీరంగ థమేశ్వరీం! దాసి భూత సమస్త దేవత వనితాంలోకైక దీప్పాంకురాశీ శ్రీ మన్మాంద కటాక్ష లబ్ద విభవ:బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాశీత్రిలోక్య కుటుంబినీం సరసిజాంవందే ముకుంద ప్రియంఅని స్తుతించి తొమ్మిది దారపువ్వులతో తొమ్మిది ముడులు వేసి మధ్య మధ్య పంచ పుష్పాలను కట్టి తోర గ్రంధి పూజ చేయవలెను. 9 పోగుల దారంతో మొదటి ప్రదక్షణ చేయగానే కాలి అం దియ్యలు ఘల్లుఘల్లునమోగా యి రెండోప్రోక్షణ చేయగానే హస్తాలకు నవరత్న ఖచిత కంకణాలు జగదేక మెరిసాయి మూడో ప్రదక్షిణం చేయగానే సర్వ భరణ భవితులయ్యారు వారు చేసిన వరలక్ష్మి వ్రతం ఫలితంగా చారుమతి గృహం తో పాటు ఆ పట్టణంలోని ఇతర స్త్రీల ఇల్లు కూడా ధన కనక వస్తు వాహనాలతో నిండిపోయినాయి శివుడు పార్వతికి ఈ వ్రతాన్ని సవి వ రంగా వివరించెను ఈ వ్రతాన్ని ఆచరించిన చూసిన కూడా సకల సౌభాగ్యాలు సిరిసంప దలు ఆయురారోగ్యాలు సుత మహాముని శౌనకాది మహర్షు లకు చెప్పారు ఈ విధంగా కలి యుగంలో కూడా ఈ వ్రతాన్ని చేస్తున్నారు ఎంత భోగంతో చేస్తున్నామన్నది కాకుండా ఎంత భక్తితో చేస్తూ న్నామన్న దే ముఖ్యంఈ వరలక్ష్మీ వ్రతం చేయుటకు శుభముహూర్తం ఉదయం ఐదు గంటల 48 నిమిషాల నుంచి 8 14 నిమిషాలు మరియు తొమ్మిది గంటల ఏడు నిమిషాల నుంచి 10:30 వరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఏడు నిమిషాల నుంచి 12:30 వరకు సాయం త్రం ఐదు గంటల 5 గంటల 52 నిమిషాల నుంచి 6.17 నిమిషాల వరకు శుభ ఘడి యలుగా నిర్ణయించడం అయినది. లక్ష్మి అంటే డబ్బు కాదు ఎనిమిది లక్ష్మీల సంధా నమే వరలక్ష్మి ఆరోగ్యం ఐశ్వ ర్యం పంటలు సంతానం సౌభా గ్యం పాడిపంటలు ఆహారలేమి లేకుండా ఉండడమే నిజమైన పండగ ఉద్దేశం. లక్ష్మిమి విగ్ర హం లేదా ఫోటో పక్కన ఏను గు లు,ఫొటోకు బంగారుఆభర ణాలు పండ్లు పూలతో అలంక రించి పూజ అనంతరం ఒక్క రో జు ముందు శనిగెలు నాన బెట్టి ఎర్రని బ్లౌజ్ ఫీస్ లు తమ లపాకులు అరటి పండ్లు ఇచ్చి పసుపు బొట్లతో వహినాలు ఇచ్చుకుంటారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

– మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలు

ఆత్మకూర్, ఆగస్టు 20: (తెలంగాణ పత్రిక):

మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలను ఆత్మకూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్‌రెడ్డి



మాట్లాడుతూ దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు చేసిన త్యాగాలను ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని సూచించారు. పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా దేశంలో సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. నేటి భారతదేశం ఐటీ రంగంలో ప్రపంచస్థాయిలో ముందుకు సాగడానికి అప్పట్లో తీసుకున్న నిర్ణయాలు పునాది వేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కక్కెర్ల రాధికా రాజు, మాజీ ఎంపీపీ మార్క రజనీకర్ సుమలత, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పొనుగోటి సత్యనారాయణ, రమేష్, ఉపసర్పంచ్ ఎలగుండ రాజు, గుండెపైన శ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మీడియా సమావేశంలో మున్సిపల్ పాలకవర్గంపై మాధవి రాజు విమర్శలు

-బఫర్ జోన్ ఇళ్లపై చర్యలేవి? ప్రతిపక్షంపై బురద చల్లే ప్రయత్నాలను ఖండించిన మాధవి

వేములవాడ, ఆగస్టు,20, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల తనపై మరియు పార్టీపై వచ్చిన పలు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న తమ పార్టీ నాయకులు అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రశ్నిస్తే, దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, పాలన పారదర్శకంగా సాగిందని స్పష్టం చేశారు. చేపూరి మధుకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి ప్రాథమిక సంబంధం లేదని, కావాలనే కొందరు వ్యక్తులు తమ పార్టీపై అవాస్తవ ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత పాలకులు అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు చులకన కాకూడదని సూచించారు. మున్సిపాలిటీలోని 24వ వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బఫర్ జోన్‌లోని ఇళ్లపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు ఆ దిశగా ఎలాంటి పురోగతి చూపకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 35 నుండి






40 మందికి నోటీసులు జారీ చేసి, అనంతరం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. తమకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నందునే ప్రజా సమస్యలు, అవినీతిపై గళమెత్తుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజల ఆశీస్సులతోనే తాము వరుసగా ఐదుసార్లు ప్రజాప్రతినిధులుగా గెలుపొందామని, 9 మరియు 10వ వార్డుల ప్రజల సహకారమే తమ బలమని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు వెంగళ శ్రీకాంత్ గౌడ్, అనిత, వాసాల శ్రీనివాస్, లావణ్యలతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతిరెడ్డి, నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి రామచంద్రం, గూడూరి మధు, కొండ నరసయ్య, కనకయ్య, నీలం శేఖర్, క్రాంతి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు కై ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



మాడుగులపల్లి// నల్గొండ// ఆగస్టు 20:(తెలంగాణ పత్రిక):-

పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఆగస్టు 23న టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మాడ్గులపల్లి కాంప్లెక్స్‌లో విరామ సమయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పున్న సోమనాథ్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ నిర్వహించి, ప్రతి ఒక్కరూ "ఛలో హైదరాబాద్" సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మండల విద్యాధికారిణి వెంకటమ్మ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు వినోద్, కార్లో టీఎస్పిటిఎస్ఈయు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గ్యార శీనయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు నిరంజన్ రెడ్డి, సయ్యద్ రావుఫ్, అందె సైదయ్య, కరుణాకర్, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. సీపీస్ రద్దు ఓపిఎస్ సాధన ఛలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం. మన హక్కు కోసం మన భవిష్యత్ కోసం ఐక్యంగా పోరాడుదాం అని అన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన రాజంపేట ఎస్సై

కామారెడ్డి, ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారి అడ్డదారి తొక్కాడు. లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అనిశా అధికారులు గురువారం మధ్యాహ్నం కామా రెడ్డి పట్టణంలో ఆయనను పట్టుకున్నారు. రాజంపేట మండలానికి చెందిన ఓ వ్యక్తిఓ కేసు విషయంలో స్టేషన్ బెయిల్ నిమిత్తం రాజంపేట ఎస్సై ఆంజనేయులును ఆశ్రయిం చాడు. అయితే సదరు ఎస్సై పని చేసిపెడతా నంటూ రూ.లక్ష డిమాండ్ చేశాడు. చివరికి రూ.50వేలకు ఒప్పందం కుదుర్చుకు న్నాడు. దీంతో బాధితుడు గతంలో రూ.20వేలు ముట్టజెప్పాడు. మిగతా రూ.30వేలు ఇచ్చే క్రమంలో ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డిలోని ఎస్సై నివాసంలో బాధితుడి నుంచి ఎస్సై రూ.30 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్రస్తుతం అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ స్టేషన్లలో క్రమశిక్షణ పెరిగిందని, చిన్న పొరపాటు జరిగినా వెంటనే సమాచారం చేరుతోందని చెబుతున్నారు. అయిన ప్పటికీ ఓ ఎస్సై లంచం తీసుకుంటూ పట్టుబడటంతో పోలీస్ శాఖలో కలకలం రేగుతోంది. ఇలాంటి ఘటనలు పోలీస్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



దమ్మపేట, ఆగష్టు 20, తెలంగాణ పత్రిక

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో దమ్మపేట ప్రధాన సెంటర్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశంలో టెలికాం, కంప్యూటర్ రంగాల్లో విప్లవం తెచ్చి, ఓటింగ్ వయస్సును 18 సం .లకు తగ్గించి, పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, 1986 నూతన విద్యా విధానం ద్వారా నవోదయ విద్యాలయాలను ప్రారంభించి గ్రామీణ విద్య ఆరంభించారు అని, యువతకు అవకాశాలు కల్పించడంలో, విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించి ఆధునిక భారత నిర్మాణానికి కృషి చేశారని, స్థానిక సంస్థల్లో యువతకు, మహిళలకు పోటీ చేసే ప్రాధాన్యత ఇచ్చారని, దేశ ఐక్యతకు, సమగ్ర అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయడం మనందరి బాధ్యత పై ఉంది అన్నారు. నివాళులు అర్పించిన వారిలో కందుల వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చిన్నశెట్టి గోపి, తాళ్ళ శంకర్, పిట్టల శ్రీనివాసరావు, అన్నవరపు నాగేంద్రరావు, జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అనంతారం బిక్కవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

-అక్కెం నాగరాజు డిమాండ్



ఇల్లంతకుంట ఆగస్టు 20 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలోని బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకపోవడం దురదృష్టకరమని ఏబీవీపీ నాయకుడు అక్కెం నాగరాజు విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బ్రిడ్జి త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని మరిచిపోయారని ఆరోపించారు. .బ్రిడ్జికి ఇరువైపులా ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాలకు విద్యార్థులు, రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతారం నుండి రహీంఖాన్‌పేట రోడ్డు కూడా పూర్తిగా అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని దెబ్బతిన్న రోడ్లన్నింటినీ వెంటనే బాగు చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అక్కెం నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దోమకొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




కామారెడ్డి, ఆగస్టు 20 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ పోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తీగల తిరునాల్గౌడ్, సర్పంచ్ ఐరన్ నరసయ్య, చేనేత సంఘం అధ్యక్షులు సిద్ధ రాములు ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, శమీ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర వర్మ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లి డబుల్ బెడ్రూం ఇళ్లపై జీవన్‌రెడ్డి ప్రశ్నలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 20



నూకపల్లి డబుల్ బెడ్రూం ఇళ్లలో నివసిస్తున్న సుమారు 4 వేల కుటుంబాల ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో నమోదు కాకపోవడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల తెలంగాణ భవన్‌లో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నూకపల్లిలో మౌలిక సదుపాయాలు, రేషన్ దుకాణం, రవాణా, పాఠశాల వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎల్-2 జాబితాలోని పేదలకు మిగిలిన డబుల్ బెడ్రూం ఇళ్లను పారదర్శకంగా కేటాయించాలని కోరారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారో జిల్లా యంత్రాంగం స్పష్టం చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. భూ భారతి, 22ఏ దరఖాస్తుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలకు సీఎం రేవంత్‌రెడ్డే ప్రధాన కారణమని జీవన్‌రెడ్డి విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ, రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా

-సద్భావన, జాతీయ ఐక్యత కోసం ప్రతిజ్ఞ

-ఘన నివాళులు అర్పించిన డీసీసీ అధ్యక్షులు

కామారెడ్డి, ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువతే దేశ భవిష్యత్తు అని విశ్వసించి, భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ ని ఏలే మల్లికార్జున్ కొనియాడారు. దేశంలో సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది పలికి, దేశ ప్రగతికి బలమైన పునాదులు వేసిన ఆయన సేవలు చిరస్



మరణీయం. కుల, ప్రాంత, మత, భాష భేదం లేకుండా భారతదేశ ప్రజలందరి భావోద్వేగ ఐక్యత, సామరస్యం కోసం కలిసి పనిచేస్తానని నేను ఈ గంభీరమైన ప్రతిజ్ఞ చేస్తున్నాను. మన మధ్య ఉన్న అన్ని విభేదాలను హింసకు పాల్పడకుండా చర్చల ద్వారా మరియు రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారా పరిష్కరిస్తానని కూడా నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. జాతీయ సద్భావన, ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ గారు చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఏలే మల్లికార్జున్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, టి పి సి సి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ ఐరని సందీప్ కుమార్, డిసిసి కార్యవర్గ సభ్యులు, కామారెడ్డి జిల్లాలోని మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ ఆశయాలే స్ఫూర్తి

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 20

భారత మాజీ ప్రధాని, దివంగత భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని చెప్పారు. నూతన సాంకేతికతను ప్రోత్సహిస్తూ భవిష్యత్ భారతదేశానికి బాటలు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి దేశంలోనే పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. యువతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దేశాన్ని ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లేందుకు ఆయన అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విప్లవం వేగంగా విస్తరిస్తున్న సమయంలో భారత్ కూడా ఆ మార్పులో ముందుండాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ పనిచేశారని



అన్నారు. ముఖ్యంగా కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో సాంకేతిక విప్లవానికి బలమైన పునాది వేసిందని తెలిపారు. సమాచార సాంకేతికతను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే రాజీవ్ గాంధీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాండ్ల బాలలక్ష్మి మాజీ ఇన్చార్జి సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్వీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి స్థానిక వార్డ్ సభ్యురాలు అక్కపల్లి లత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్




శనిగారపు నరేష్ వర్మ గోపయ్య గారి లక్ష్మీనారాయణ గౌరీ శంకర్ దేశెట్టి రాజశేఖర్ లక్కం బాబు ప్రవీణ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# రోల్ మోడల్‌గా ఎదగాలంటే క్రమశిక్షణ, లక్ష్యం, ప్రణాళిక అవసరం

వేములవాడ, ఆగష్టు, 20, తెలంగాణ పత్రిక.

పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్, వేములవాడ పాఠశాలలో గురువారం "ఇంటరాక్షన్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎం. సింధు హాజరై విద్యార్థినులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా డాక్టర్ సింధు మాట్లాడుతూ, జీవితంలో రోల్ మోడల్‌గా ఎదగాలంటే ఖచ్చితమైన ప్రణాళికతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఆ లక్ష్యం సాధన కోసం ప్రతిరోజూ క్రమం తప్పకుండా శ్రమించాలని సూచించారు. చదువులో ఎదురయ్యే




సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.ఏ విషయాన్నైనా సవాలుగా స్వీకరించి, ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే విజయతీరాలకు చేరుకోవచ్చన్నారు. తన జీవితంలో ఎదుర్కొన్న అనేక సమస్యలు, సవాళ్లను అధిగమిస్తూ ఎలా ముందుకు సాగారో, కష్టపడి పీడియాట్రిషన్‌గా ఎలా విజయం సాధించారో విద్యార్థినులకు అర్థవంతంగా వివరించారు. అనంతరం విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ సింధు ఓపికగా సమాధానాలు ఇచ్చి వారికి స్ఫూర్తినిచ్చారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ సింధును పాఠశాల సిబ్బంది శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బున్నాజీ, ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ, మేడారం హరికృష్ణ, పి. సత్యనారాయణ, బాలరాజు, కె. రాధిక, సీహెచ్. అరుంధతి, బాబురాజ్, సరిత, స్వాతి, సవిత, సుచరిత, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఏదిర జిపిలో ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం








- ఏదిర గ్రామపంచాయతీ సర్పంచ్. పర్శిక శ్రీలత సమక్షంలో అవగాహన ర్యాలీ.
- గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి రక్త నమూనాల సేకరణ.
- డాక్టర్. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు.

వెంకటాపురం. (నూగూర్.) ఆగష్టు.20. తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని ఏదిర గ్రామపంచాయతీ లో గురువారం ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆదేశాల మేరకు ఏదిర గ్రామపంచాయతీ సర్పంచ్. పర్శిక శ్రీలత సమక్షంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి మలేరియా సర్వేసేపటి రక్త నమూనాలు సేకరించారు. ఆర్డిటీ నిర్ధారణ పరీక్షలు. డ్రై డే కార్యక్రమం. పరిసరాల పరిశుభ్రత . సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్య సిబ్బంది సూచించారు. సర్పంచ్. పర్శిక శ్రీలత. వైద్యాధికారి డాక్టర్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాత్రిపూట జరం. రెండు వారాలకు మించి దగ్గు. కఫం లో రక్తం పడడం. బరువు తగ్గడం. రాత్రిపూట చెమటలు పట్టడం. ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారికి ఎక్రే స్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తుల కోసం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి 63 మందికి ఆరోగ్య పరీక్షలు. 69 మందికి ఎక్సరే స్కీనింగ్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ .పర్శిక శ్రీలత. డాక్టర్ పవన్ కళ్యాణ్. ఆరోగ్య విస్తరణ అధికారి. కు ప్పిలి కోటిరెడ్డి. ఎస్టిఎస్ . వెంకటేశ్వరరావు. ఏఎన్ఎం లు కృష్ణకుమారి.. లక్ష్మి. ఆరోగ్య సహాయకులు రాంబాబు. చిన్న వెంకటేష్. ఎల్ టి. ప్రవీణ్ కుమార్. టీబి ఇండియా కోఆర్డినేటర్ . రాజు. ఎక్సరే టెక్నీషియన్ సంతోష్. విజయ్ కుమార్. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్-నినో ప్రభావంతో నీటి ఎద్దడి పొంచి ఉంది







**-ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన**

**నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):**

వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో, అలాగే వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట రైతు వేదికలో మండల ప్రత్యేకాధికారి శివరంజని ఆధ్వర్యంలో ఎల్-నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు. బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలు, పంట గుంతలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవచ్చని తెలిపారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. నీటి వృథాను అరికట్టి ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎల్-నినో ప్రభావంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

**విత్తనాలు ఎక్కడి నుంచి తేవాలి?**

అయితే అధికారులు ఎల్-నినో ప్రభావంపై నామమాత్రంగానే అవగాహన కల్పిస్తున్నారని పలువురు సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారే తప్ప, అందుకు అవసరమైన విత్తనాలను మాత్రం సరఫరా చేయడం లేదని సర్పంచులు రేకులపల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, గోక మహిపాల్‌రెడ్డి విమర్శించారు. ప్రతి సమావేశంలో పామాయిల్ సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారని, అయితే పామాయిల్ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా తగినంత ప్రయోజనం అందడం లేదని వారు పేర్కొ న్నారు. ఉపాధి హామీ పథకంలో పశువుల పాక, భూ మి చదును చేయడం తదితర పనులకు పొందే ప్రయోజనాలను కలుపుకుని ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షల పరిమితి ఉండటంతో పామాయిల్ సాగు చేపట్టే రైతులు పూర్తి స్థాయిలో లబ్ధి పొందలేకపోతున్నారని తెలిపారు.

**పామాయిల్ రైతులకు చేయూతనివ్వాలి**

పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, ఆ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం కింద మరింత ప్రయోజనం కల్పించేలా నిబంధనలను సడలించాలని సర్పంచులు కోరారు. రైతుల సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పామాయిల్ సాగు రైతులకు తగిన లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం స్వాతి, ఎంపీడీఓ ప్రభాకర రావు, ఎంపీఓ, ఏపీఓ, ఏఈఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# వాహనాల వేగ నియంత్రణకు భారీ గేట్లు

**-రాంపూర్ చౌరస్తాలో ఆరు గేట్ల ఏర్పాటు**

**నంగునూరు, ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):**

జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో భారీ గేట్లు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. ముఖ్యంగా జంక్షన్ రోడ్లు, అనుసంధాన రహదారులను గుర్తించడంతో పాటు వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ చౌరస్తాలో సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారిపై వాస్విక్ ఫౌండేషన్, జనగామ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆరు భారీ గేట్లను రాజగోపాలపేట ఎస్సై వివేక్, స్థానిక సర్పంచ్ గోక మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగంగౌడ్‌తో కలిసి సీఐ విద్యాసాగర్, ఎస్సై వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రాంపూర్ క్రాసింగ్ వద్ద ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు





జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారిపై ఏర్పాటు చేసిన భారీ గేట్లతో వాహనాల వేగం నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహనదారులు జంక్షన్ ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించి వేగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలీసుల బందోబస్తు, వాహనాల తనిఖీల సమయంలోనూ ఈ భారీ గేట్లు పోలీసులకు ఉపయోగకరంగా ఉంటాయని సీఐ విద్యాసాగర్ తెలిపారు. రహదారి భద్రత కోసం స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ తన కుమారుడి జ్ఞాపకార్థం తన సంపాదనలో 33 శాతం నిధులను సేవా కార్యక్రమాలకు కేటాయించడం ప్రశంసనీయమని పోలీసు అధికారులు కొనియాడారు. రహదారి భద్రతతో పాటు ప్రజల సంక్షేమానికి ఫౌండేషన్ అందిస్తున్న సహకారానికి పోలీసు శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, నాయకులు శ్రీనివాస గౌడ్, రాకేశ్ రెడ్డి, వార్డు సభ్యులు, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి వద్దు.. పాలిటెక్నిక్‌ను యథావిధిగా కొనసాగించాలి

**-నాలుగో రోజు భోజన విరామ సమయంలో పాలిటెక్నిక్ ఉద్యోగుల నిరసన**

**నంగునూరు ఆగస్టు 20(తెలంగాణ పత్రిక):**

పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ఉద్యోగులు నాలుగో రోజు భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి పథకంలో భాగంగా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావద్దంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ ప్రాంగణంలో నిర్వహించిన నిరసనలో ఉద్యోగులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల రాష్ట్రంలో నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ విద్య ద్వారా సాంకేతిక నైపుణ్యాలు పొందుతున్న వేలాది మంది విద్యార్థుల విద్యా ప్రస్థానంపై ఈ నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**పేద విద్యార్థులకు నష్టం**

పాలిటెక్నిక్ విద్య ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఉద్యోగులు తెలిపారు. కళాశాలల స్వరూపంలో మార్పులు తీసుకురావడం వల్ల విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని చెప్పారు. ఫలితంగా పేద



విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేకమైన విద్యా విధానం, బోధనా ప్రమాణాలు, ప్రయోగ శాలలు, సాంకేతిక శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపక వ్యవస్థ ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేకతలను కాపాడుతూ పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి**

విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకువచ్చే ముందు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు.

పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న అధ్యాపక, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రయోగశాలలు, సాంకేతిక పరికరాలను ఆధునికీకరించాలని విజ్ఞప్తి చేశారు.



**ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల ంగా స్పందించకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరిం చారు. పాలిటెక్నిక్ విద్య భవిష్యత్తును కాపాడేందుకు ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

**జీ వో 97 రద్దు చేయాలని విద్యార్థుల ప్రదర్శన**

పాలిటెక్నిక్ లను నిర్వీర్యపరిచే జీవో 97 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనకు దిగారు. జీవో 97 ఆకారంలో నిలుచుని రద్దు చేయాలని అర్థం వచ్చే విధంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా నినాదాలు చేశారు.

ఈ భోజన విరామ నిరసన కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అభినవ్, రాజేశ్, సయ్యద్ షాహెబాజ్, పాతూరి శ్రీనివాస్‌రెడ్డి, రాజమౌళి, కవిత, జ్యోతి, వైదేహి, దీపిక, సంతోష్, కిషోర్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్



**పాపన్నపేట,ఆగస్టు 20:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీని గురువారం రోజు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నుకున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కన్నెగంటి వెంకట క్రిష్ణ (నాని,లక్ష్మీనగర్),హీరాలాల్ (డాక్య తండా),రవి(పాడిచన్ పల్లి తండా),రాజశేఖర్ (అరెపల్లీ), ట్రెజరర్ గా కొనిశీటి రాజేందర్ (కుర్తివాడ),ప్రధాన కార్యదర్శులుగా నీరుడి రమణ(చీకోడ్),బ్యాగరి బాబు(గాంధారి పల్లి),సాలె హనుమంతు(కొడపాక),భూమన్నల రవీందర్ (సీతానగర్), ముచ్చ బాగయ్య(ఆర్కెల),పుట్టల దుర్గయ్య (గాజుల గూడెం),కార్యదర్శులుగా చాకలి నర్సింలు (నార్సింగి),కుర్మ నాగరాజు(ముద్దాపురం),లక్ష్మపురం మల్లేశం(పాత లింగయ్య పల్లి), పిల్లుట్ల పోచయ్య (దౌలా పూర్),కట్ట సుధాకర్ (రామతీర్థం),తిప్పపురం రమేష్ గౌడ్(కొత్తపల్లి), తలారి యాదగిరి(నాగ్సన్ పల్లి),బొల్లి కిరణ్ (యూసుఫ్ పేట), బానోత్ రాజు(మోదల కుంట తండా), కర్రోళ చంద్రశేఖర్(బాచారం) లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎం .రాజు, ఒగ్గు రమేష్‌లకు సన్మానం



**ఇల్లంతకుంట ఆగస్టు 20 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ ఎం. రాజు కు అలాగే ఫ్యాక్స్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన ఒగ్గు రమేష్ కు ముదిరాజ్ సంఘం 1 ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం-1 అధ్యక్షులు కునబోయిన దేవయ్య, ఉపాధ్యక్షులు ఎంగ్ర బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కునబోయిన రాజు, కోశాధికారి కునబోయిన బాలరాజు, సంయుక్త కార్యదర్శి రేగుల శంకర్, సంఘ సభ్యులు కునబోయిన రమేష్, రేగుల బాలయ్య, గంగురాజు తదితరులు పాల్గొన్నారు.

## తుజాల్‌పూర్ లో పట్టపగలు చోరీ

**కామారెడ్డి, ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి తాళం పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలను చోరీ చేసిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పుల్లారి లింగం కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం సుమారు 10 గంటలకు ఇంటికి తాళం వేసి పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 1 గంటకు ఆయన భార్య, కోడలు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని బీరువాను కూడా గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి, అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారుఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 20**



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్య టించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. శంకుస్థాపనలు, నూకపల్లి కాలనీ సందర్శన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి, సమీక్ష సమావేశాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




కామారెడ్డి , ఆగస్టు 20,( తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి )

కామారెడ్డి జిల్లాలోని భవిత హైస్కూల్‌లో గురువారం నాడు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి నుంచి రక్షించుకునే విధానాలపై సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్ అవగాహన కల్పించారు. ప్రధానంగా ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల మోసాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ మోసాలు, కేవైసీ, మోసాలు, యూపీఐ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలు తదితర సైబర్ నేరాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఓటిపి, పి ఐ ఎన్, సి వి.వి, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులు, క్యూఆర్ కోడ్‌లు మరియు యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, సిబ్బందికి సూచించారు. అలాగే, ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నివారణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్, డి4 సి సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 40 లక్షల అభివృద్ధి పనుల ను ప్రారంభించినఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి ,ఆగస్టు 20, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం, మల్లుపేట్ గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామంలో మొత్తం రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు, అలాగే రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు.మహిళా సంఘాల కార్యకలాపాలకు మహిళా సమాఖ్య భవనం మరింత ఉపయోగకరంగా మారనుండగా, నూతన గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ పరిపాలనా సేవలు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా.అందనున్నా. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుంది.గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మల్లుపేట్ గ్రామంలో రూ.40 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ వేపై సర్‌ప్రైజ్ చెక్..

జంక్షన్‌లలో విధుల్లో ఉన్న పోలీసులతో ట్రాఫిక్‌పై సీపీ ఆరా తీశారు. మధ్యాహ్నం కూడా మరోసారి ట్రాఫిక్ సరళిపై పర్యవేక్షించారు. వన్‌వే కారణంగా తొలి రోజు వాహనదారులు కొంత అయోమయానికి గురైనప్పటికీ.. రెండో రోజు నుంచి రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని సజ్జనార్ తెలిపారు. అన్ని జంక్షన్‌లలో స్పష్టమైన సైన్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తగినంత మంది ట్రాఫిక్ సిబ్బందిని మోహరించినట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ, నిర్మాణ సంస్థ సమన్వయంతో ఎ-జంక్ పనులు జరుగుతున్నాయన్నారు. పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు సహకారించాలని కోరారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# బస్సులు పున ప్రారంభించాలని రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

-వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని తహసిల్దార్ హామీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 20

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో గల హై లెవెల్ బ్రిడ్జి పనులు సాగుతుండగా రవాణా కోసం తాత్కాలికంగా మట్టి రోడ్డు పోసారు ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలిక మట్టి రోడ్డుకు గండి పడింది దానిని నామమాత్రంగా సదర్ కాంట్రాక్ట్ మట్టితో పూడ్చారు అట్టి రోడ్డుపై ద్విచక్ర వాహనానికి మాత్రమే వెళ్లడానికి ఉండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో అట్టి సమస్యపై బిజెపి అధ్యక్షులు కోడే రమేష్ గురువారం రోజున గంభీరావుపేట సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న తహసిల్దార్ మారుతి రెడ్డికి బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ఇట్టి సమస్యపై వినతిపత్రం అందించారు తక్షణమే



స్పందించిన తాహసిల్దార్ మారుతి రెడ్డి వారం రోజులల్లో బస్సుల రవాణా పునఃప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వం , కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గంభీరావుపేట మండల కేంద్రం ప్రయాణ సౌకర్యం లేక ఒక



కుగ్రామంగా మారిపోయింది వారం రోజులలో ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయనట్లయితే తాము ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు సర్వోత్తమ్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ రాజేష్, తిరుపతి దేవరాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ అధికారులను, సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు

-స్పార్క్ క్లబ్ ద్వారా సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు అవగాహన.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 20

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలోని ఎంఆర్ఎమ్, జిఆర్ఎమ్, సమన్వయ, సహాయోగ్ వంటి ఆధునిక పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో నమోదైన పనితీరు ఆధారంగా ప్రకటించిన ఉత్తమ ప్రదర్శన జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కేటగిరీలో మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై యువతలో అవగాహన



పెంపొందించేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పార్క్ క్లబ్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ అరెస్టులు తదితర సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పిస్తున్నందుకు గాను విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసుల చర్యలతో పాటు ముఖ్యంగా



యువతలో అవగాహన ఎంతో కీలకమని విద్యార్థులు సైబర్ అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో జిల్లాకు లభించిన ఈ గుర్తింపు పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్సై జుబేదా బేగం, సైబర్ సెల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుడు తప్పులు? ఇప్పుడు తిప్పలు?

ఓటరు గుర్తింపు కార్డులో జరిగిన తప్పులు ప్రస్తుతం శాపంగా మారున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) తర్వాత వెలువడిన అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేయడంతో లక్షలాదిమంది ఓటర్లలో అయోమయం నెలకొంది. నాడు అధికారులు చేసిన తప్పు లు నేడు ఓటర్లకు తిప్పలుగా మారనున్నాయని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నాడు ఓటరు జాబితాలోని పేర్లు, వివరాలలో చోటుచేసుకున్న పొరపాట్లు ఇప్పుడు ఓటరు జాబితా నుండి తొలగించేందుకు కారణంగా మారాయా? అనే అనుమానాలు నగరవాసులను ఆందోళనకు లోనుచేస్తున్నాయి. ఓటరు పేర్లలోనూ, పేర్ల స్పెల్లింగ్‌లోనూ, చిరునామాలోనూ, తల్లిదండ్రుల పేర్లలోనూ, ఇంటిపేరులోనూ పలు తేడా లు ఉండటంతో తమతమ పేర్లు నోమ్యాపింగ్ కేటగిరిలోకి చేరిందా? లేక ఎనామలీస్ కేటగిరీలోకి మారిందా? ఇతరుల జాబితాలోకి వెళ్ళిందా? అనే అనుమానాలు నగర ప్రజలను తొలుస్తున్న ప్రశ్నలు? 2002లోని ఓటరు జాబితాలో ఉన్నది. కానీ, ఇప్పుడు ఈ తరహా కారణాలచేత తమ ఓటు ఉంటుందా? ఊడుతుందా? అనేది నగర ప్రజల్లో తీవ్ర వత్తిడికి లోనేచేస్తోంది. ఎనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో ఎవరు ఉన్నారు? అనేది వెబ్‌సైట్‌లోగానీ, అధికారులు వెలవరించిన జాబితాలోగానీ లేకపోవడంతో చాలా మంది ఓటర్లు తమ పేరు ఉంది కానీ, ఓటరుగా నమోదై ఉందా?లేక ఇతర కేటగిరీలోకి చేరిందా? అనేది తెలియక ఆందోళన చెందుతున్నారు. మాకు నోటీసు వస్తుందా? రాదా? అనేది సందేహంతో ఉన్నట్టు పలువురు వెల్లడిస్తున్నారు. పలు కారణాలచేత ఏర్పడిన వ్యత్యాసాలను గుర్తించిన ఎన్నికల అధికారులు పలువురి పేర్లను ఎనామలీస్ కేటగిరీలోకి 6,72,678 ల పేర్లను చేర్చడం జరిగింది. గత ఓటరు జాబితాలోని అక్షర దోషాలతో ఉన్న పేర్లు, వివరాలను ప్రస్తుతం సమర్పించిన ఎన్యుమరేషన్ ఫారంలోని వివరాలను సరిపోల్చడం జరిగిందా? లేక ప్రస్తుతం సమర్పించిన ఫారంలోనే అక్షర దోషాలు ఉన్నాయా? అనేది స్పష్టత లేకపోవడంతో ఓటర్లు ఒకింత ఆందోళనకు లోనవుతున్నారు. తమపేర్లు కొత్త ఓటరు జాబితాలో కనిపిస్తున్నా? అది ఓటుగానే ఉన్నదా? లేక ఏదే ని ఆధారాలు అవసరమా? అనే విషయాలు జిల్లా ఎన్నికల అధికారులు వివరించకపోవడం నగర వాసులను తీవ్ర ఆవేదనుకు గురిస్తున్నట్టు సర్వత్రా వినిపిస్తున్న విమర్శలు. కాసుల సంపత్ తండ్రి కాసుల జానకీరామ్ తో పాటు అన్ని వివరాలతో పూరించిన ఎన్యుమరేషన్ ఫారంను నింపి బిఎల్‌ఓలకు అందజేశారు. కానీ, కానుల సంపట్, తండ్రి ఏ జానీకరామ్ అని జాబితాలో ప్రచురితమైంది. ఇటు ఇంటిపేరు, పేరు, తండ్రి ఇంటిపేరులో అక్షర దోషాలు ఉన్నాయి. దీంతో ఓటరు జాబితా ముసాయిదాలో తన పేరు ఉంది. కానీ, ఈ అక్షర పొరపాట్లతో తన పేరు ఉండటం వల్ల పేరును ఎనామలీస్‌లోకి చేరిందా? లేక ఓటరు జాబితాలోనే ఉందా? అనేది ఓటరును తొలుస్తున్న ప్రశ్న. ఓటరు జాబితాలోనే ఉంటే తమ పేరు, తండ్రి ఇంటిపేరులో అక్షర దోషాలను ఎలా సరిచేసుకోవాలి అనేది ఎన్నికల అధికారులు సమగ్రంగా వివరించడం లేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. సమగ్రంగా సరైన పదాలతో అక్షర దోషాలు లేకుండా ఫారం నింపిస్తే.. అక్షరదోషాలతో వస్తే బాధ్యత ఎవరు వహిశీచాలంటూ నగర ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. ఇదిలా ఉంటే.. 2002లోని ఓటరు జాబితాలోని తమ పేర్లు అక్షర దోషాలతోనే ఉన్నాయి. కానీ, ప్రస్తుతం సమర్పించిన ఎన్యుమరేషన్ ఫారంలో అక్షర దోషాలు లేకుండా పూరించి ఇవ్వడం జరిగింది. 2002 ఓటరు జాబితాలో అలా ఉంటే ఇప్పుడు ఇలా ఎందుకుంది? అని పేరును ఏనామలీస్ కేటగిరీలోకి మార్చారా? అనే సందేహం నగర ప్రజలను వత్తిడికి గురిచేస్తుందని పలువురు వెల్లడిస్తున్నారు. 2002లోని ఓటరు జాబితాలో పేర్లు ఎలా ఉన్నా, ఇంటిపేరులోనూ అక్షర దోషాలున్నా గుర్తింపు కార్డు చూపిస్తే ఓటు వేయడానికి అనుమతించారు. కానీ, రానున్న ఎన్నికల్లో లేదా ఏదేని సందర్భంలో ఓటరు కార్డును గుర్తింపు కార్డుగా సమర్పించిన సందర్భంలో ఈ అక్షర దోషాలు తీవ్ర సమస్యకు కారణంగా మారనున్నాయనేది నగర వాసులను బాధిస్తుంది. ఇదిలా ఉండగా 2002లో ఓటరు జాబితాలో పేరు, ఇంటిపేరు ఆలా ఉంటే ఇప్పుడు ఇలా ఎందుకు? అని ప్రశ్ని స్తే తాము ఏ సమాధానం చెప్పాలి? అనేది నగర ఓటర్లలో వెల్లువెత్తుతున్న ప్రశ్నలు. అక్షర దోషాలు చేసేది అధికార వర్గాలే కానీ, తిప్పలు పడేది, శ్రమించి సరిచేసుకునేది మాత్రం ఓటర్లా? అనే అసహనం నగర ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఫారం7ను మరల సమర్పించినా! తిరిగి పేర్లలోనూ, ఇంటిపేర్లలోనూ అక్షర దోషాలు దొర్లవనే భరోసా లేకుండా పోయిందని నగర వాసులు పలు ఉదాహారణలను వేలెత్తిచూపుతున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ చేసే తప్పిదాలను సరిచేసేందుకు ఉన్న సూపర్ వైజర్లుగానీ, ఏఈఆర్‌ఓలు, ఈఆర్‌ఓలు కూడా నిర్లక్ష్యం చేయడం వల్లనే ఓటర్లు అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ పేర్లను సరిచేసుకునేందుకు తిరగాల్సిన పరిస్థితి నెలకొంటోందని పలువురు నగర వాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..

తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర ప్రాజెక్టుల కోసం నిర్బంధంగా భూములిచ్చిన బాధితులకు ఏళ్లకు ఏళ్లు పరిహారం చెల్లించకుండా బకాయిలు పెట్టడంపై కోర్టు నిలదీసింది. భూబాధితులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ చట్టబద్ధమైన బాధ్యత కాదా? అని ప్రశ్నించింది. అలాగే, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి చెల్లించలేక పోవడంతో వారు న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాధనాన్ని ఈ విధంగా వాడటానికి బదులు భూబాధితులకు సకాలంలో పరిహారం ఇచ్చి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే అసలు ఇటువంటి పథకాల అవసరమే ప్రజలకు ఉండదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాట పట్టించి, ఆ ఆదాయంతో సంక్షేమం చేపట్టవచ్చని సూచిస్తూ, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143